నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 12 | మార్చి | 2025 | పేజీలు : 19

## గవర్నర్‌కు ఘన స్వాగతం



2 లో

# దేశానికి కొండపర్తి గ్రామం రోల్ మాడల్‌గా నిలవాలి

- ప్రధాని వికసిత్ భారత్ సంకల్పానికి కొండపర్తి ఆదర్శం కావాలి
- కొండపర్తి గ్రామంలో కోటి యాభై లక్షల నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించిన గవర్నర్
- ఆదివాసీల ఆర్థిక అభివృద్ధి కోసం కృషి : రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



ములుగు సూర్య ప్రతినిధి/ తాడ్వాయి 11 (మేజర్ న్యూస్): ప్రధాని వికసిత్ భారత్ సంకల్పానికి కొండపర్తి గ్రామం ఆదర్శంగా నిలవాలని, మిర్చి, పసుపు, గరం మసాలాల ఎగుమతిలో **మిగతా**

2లో..



# గణపసముద్రానికి మహర్దశ

- పర్యాటక రంగంలో తొలి అడుగు
- కట్టపై 1200 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం ప్రారంభం
- చివరి దశకు చేరిన పనులు
- కట్ట పైనుండి రెండు వైపులా సీసీ రోడ్డు
- సాస్కి పథకంలో మరింత అభివృద్ధి చేయనున్న పర్యాటకశాఖ
- సరస్సు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే గండ్ర
- సీసీ రోడ్డు నిర్మాణం పట్ల స్థానికుల హర్షం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/గణపురం రూరల్ మార్చి 11 మేజర్ న్యూస్: గణప సముద్రం సరస్సుకు మహర్దశ పట్టనుంది. మొదటి విడత సిసి రోడ్డు నిర్మాణంతో పర్యాటక రంగంలో అభివృద్ధికి అడుగులు పడ్డాయి. మైసమ్మ గుడి నుండి గణపురం సంత వరకు సుమారు 1200 మీటర్ల సిసి రోడ్డు పనులు ప్రారంభమై ఇప్పటివరకు 50 శాతం పనులు పూర్తయ్యాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణప సముద్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేకంగా ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు కేటాయించారు. పాండవులు గుట్టలతో పాటు గణపేశ్వరాలయం కోటగుళ్లను, గణప సముద్రం సరస్సు కట్టను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు కేటాయించారు. మొదటి విడత సరస్సు కట్టపై సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. దీంతోపాటు **మిగతా**

2లో..

## కళ్లుండి చూడలేని కాబోది హరీష్ రావు

- అబద్ధాన్ని నిజం చేయడంలో కేటీఆర్, హరీష్ రావులు దిట్ట
- సభ పేరుతో వస్తున్న అలీబాబా చోర్ ముఠా
- ఉద్యమాల జిల్లా, సమైక్య జిల్లా ను ఉనికి కోసం 6 జిల్లాలుగా విభజించారు
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



4 లో

## క్యూర్ వెల్ హాస్పిటల్ లో దారుణం

- బాలింత మృతి కి వైద్యులే కారణం అంటు బంధువుల ఆరోపణ
- న్యాయం చేయాలంటూ హాస్పిటల్ ఎదుట ఆందోళన



5 లో



## స్పందనకు వందనం.. హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు

- 'సూర్య' కథనానికి స్పందన
- ఆర్అండ్‌బి అధికారులు మలుపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు
- ప్రజలు,వాహనదారులు అధికారులకు కృతజ్ఞతలు

6 లో



## లేగ దూడపై పెద్దపులి దాడి

- భయాందోళనలో అటవీ ప్రాంత ప్రజలు
- పులి సంచారం పై అప్రమత్తంగా ఉండాలి

3 లో

# దేశానికి కొండపర్తి గ్రామం రోల్ మోడల్ గా నిలవాలి

మొదటి పేజీ తరువాయి..

దేశానికే కొండపర్తి గ్రామం ఆదర్శంగా నిలవాలని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ వర్మ ఆకాంక్షించారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ప్రోడక్ట్ ఎంత ప్రాచర్యం పొందిందో వెనకబడిన గిరిజన గ్రామమైన కొండపర్తి గ్రామం సైతం అదే స్థాయిలో ప్రాచుర్యం పొంది స్థానిక గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందాలని గవర్నర్ కోరారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రాష్ట్ర గవర్నర్ పర్యటించారు. తొలుత కొమరం భీం,బిర్సాముండ విగ్రహాలను, పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్వాడీ కేంద్రాన్ని, 7,84,700 రూపాయల వ్యయంతో నిర్మించిన మసాలా యూనిట్, 7,76,594 వ్యయంతో కుట్టు మిషన్ యూనిట్ ను ప్రారంభించారు. అనంతరం రిమోట్ తో వ్యవసాయ మోటార్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గవర్నర్ మాట్లాడుతూ గ్రామంలో 70 గృహాలు 285 మంది ప్రజలు ఉన్నారని, చిన్న గ్రామమని అభివృద్ధిలో ఆదర్శంగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. సమాజాభివృద్ధికి మన సేవలు ఎంతో అవసరం పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో ఉన్న ఈ గ్రామంలో డిజిటల్ తరగతులు ప్రారంభిం చుకోవడం ఎంతో సంతోషమని ఆయన అభినందించారు. విద్యార్థులు ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు. కొండపర్తి గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి చిన్న చిన్న పరిశ్రమలు ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. స్వయం ఉపాధి యూనిట్ల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలో అమూల్ ఏ విధంగా ప్రసిద్ధిగాంచిందో అదే తరహాలో కొండపర్తి గ్రామం కారం, పసుపు, మసాలా, యూనిట్లకు అంతటి పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ ప్రాంతంలో మిర్చి సాగు బాగుందని, మిర్చి పౌడర్ కు మంచి ఇమేజ్ రావాలని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు. మారుమూల ప్రాంతమైన కొండపర్తి గ్రామాన్ని తాను దత్తత తీసుకున్నానని, ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తయారు చేయుటకు ఆదివాసి మారుమూల గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. తాను రాష్ట్రంలో ఏడు ఆదివాసి గ్రామాలను దత్తత తీసుకున్నానని అన్ని గ్రామాలను అభివృద్ధిలో ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో కోటి 50 లక్షల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి తాను, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నట్లు తెలిపారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు ద్వారా ఆదాయం సమకూరుతుందని తద్వారా అదివాసులు ఆర్థికాభివృద్ధి సాధిస్తారని పేర్కొన్నారు. తాను, రాష్ట్రపతి, రాష్ట్ర మంత్రి సీతక్క అందరు ఆదివాసి బిడ్డలమని ఆయన పేర్కొన్నారు. మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ శబరీష్, గ్రామస్తులు తదితరులు గవర్నర్ ను ఘనంగా సన్మానించి మెమోంటో అంద చేశారు. అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కలెక్టర్, జిల్లా యంత్రాంగపు సేవలను అభినందించారు. దట్టమైన అడవిలో ఉన్న ప్రాంతమని రవాణా సౌకర్యం కూడా లేని గ్రామాన్ని గవర్నర్ దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ గ్రామాన్ని బయట ప్రపంచంతో అనుసంధానం చేస్తూ ఉత్పత్తులను అందించాలని, తద్వారా మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని తెలిపారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనలో కొండపర్తి గ్రామం రోల్ మోడల్ కావాలని ఆమె సూచించారు. ఈ గ్రామానికి అనతి కాలంలోనే రహదారి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ ఏడు బోర్లు మంజూరు చేశారు. అని తెలిపారు. రెండు పంటలు పండించడానికి అవకాశం కలిగిందని ఆమె గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. 40 పరిశ్రమలు, దిశా స్వచ్ఛంద సంస్థ సహకారంతో 100 పాఠశాలలను దత్తత తీసుకున్నామని, ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ఇంగ్లీషులో అనర్గళంగా మాట్లాడుతున్నారని ఆమె తెలిపారు. అద్భుతమైన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. చిన్న గ్రామమైనప్పటికి అభివృద్ధి చేయాలని పర్యావరణ పరిరక్షణ గ్రామంగా తీర్చిదిద్దాలని గవర్నర్ ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రతి కుటుంబానికి ఆదాయం రావాలని సంకల్పంతో ఈ గ్రామం అభివృద్ధిలో ముందుండాలని సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇక్కడ తయారవుతున్న చిల్లీ, పసుపు, మసాలా యూనిట్ మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. హైదరాబాదులో మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు నిర్వహణకు ప్రముఖ ప్రాంతంలో దుకాణాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో 150 ఎకరాల్లో లాభదాయకమైన మార్కెటింగ్ కలిగిన ఆధునిక వ్యవసాయ సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గవర్నర్ తీసుకున్న ఏడు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి చర్యలు చేపడుతున్న ఆయన తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి పాటుపడే సంస్థలకు రాష్ట్రవ్యాప్తంగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఈ గ్రామంలో 70 గృహాలు 285 మంది జనాభా కలిగిన ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయుటకు గవర్నర్ దత్తత తీసుకోవడం అభినందనీయమని తెలిపారు. గవర్నర్ దత్తత తీసుకున్న తదుపరి ఈ గ్రామం అభివృద్ధిలో ముందుందని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రం, పాఠశాల శిథిలావస్థలో ఉన్నాయని 70 లక్షలతో మరమ్మతులు నిర్వహించి అధునాతన హంగులతో వినియోగంలోకి తెచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి గవర్నర్ కోటి 50 లక్షలు మంజూరు చేయడం చాలా సంతోషమని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఈ ప్రాంతంలో వ్యవసాయంగాన్ని మరింత అభివృద్ధి చేయుటకు 7 కమ్యూనిటి బోర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. 50 ఎకరాల్లో మిర్చి సాగవుతుందని అదనంగా సాగు చేపట్టేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శబరీష్, ఐటిడిఏ పీఓ చిత్ర మిశ్రా, జిల్లా అటవీశాఖ అధికారి రాహూల్ కిషన్ జాదవ్, గవర్నర్ కార్యాలయ సంయుక్త కార్యదర్శి భవాని శంకర్, గవర్నర్ ఏడిసి మేజర్ అమన్ కుండు, గవర్నర్ సిఎస్ఓ శ్రీనివాసరావు, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రవి చందర్, పోలీస్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రామ పెద్ద లచ్చు పటేల్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.











# గవర్నర్ కు ఘన స్వాగతం

ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 11 (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ములుగు జిల్లా కు చేరుకున్నారు. గవర్నర్ రోడ్ మార్గంలో ములుగు జిల్లాకు అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. రాష్ట్ర గవర్నర్ కు రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ డాక్టర్ పి.శబరిష్, ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.











## ఇరిగేషన్ అధికారులపై ఎమ్మెల్యే నాగరాజు మందలింపు

పర్వతగిరి (మార్చ్ 11) సూర్య న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్ కింద ఉన్న ఆయకట్ట రైతులు నీళ్లు అందడం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు దృష్టికి తీసుకురావడంతో వారు వెంటనే స్పందించి రిజర్వాయర్ వద్దకు వెళ్లి ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ అధికారులు రైతులు వేసిన పంట పొలాలకు నీళ్లు అందించలేక జాప్యం చేస్తున్న అధికారులను మందలించి సంబంధిత ఉన్నత అధికారులు మరియు కలెక్టర్ తో ఫోన్ మాట్లాడి త్వరగా నీళ్లు అందించేలా కృషి చేయాలని ఆదేశాలు జారీ చేశారు .అనంతరం ఎమ్మెల్యే రైతులతో మాట్లాడి ఎవరు ఆందోళన చెందవద్దు త్వరలోనే 0.2 టిఎంసిలో పర్వతగిరి రిజర్వాయర్ల ద్వారా నీళ్లు అందించే విధంగా సంబంధిత మంత్రి ఉత్తంకుమార్ తో మాట్లాడి 0.2 ఎంసి నీళ్లు అందే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ విమాన శేఖర్ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షులు జాటో శ్రీనివాస్ నాయక్ నాయకులు సురేందర్ రావు సుధాకర్ మండల మరియు గ్రామస్థాయి నాయకులు రైతులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నలుగురికి సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: మార్చి 11:మేజర్ న్యూస్ (సూర్య): మద్యం సేవించి వాహనాన్ని నడిపిన అకారపు ప్రవీణ్,ఆకారపు నవీన్ ,చెన్నారపు గణేష్, గుగులోత్ హరీష్ లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి మంగళవారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో ఆది సోమవారాల్లో ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన ట్రాఫిక్ పోలీసులు మంగళవారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరంగా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## లేగ దూడపై పెద్దపులి దాడి

కాటారం, మార్చి 11, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పులి సంచారంతో ప్రజల్లో భయాందోళన నెలకొన్నది. మంగళ వారం కాటారం మండలం జాదురావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని రఘు పల్లి గ్రామ అటవీ ప్రాంతంలో లేగా దూడపై పెద్దపులి దాడి చేసి చంపి తినేసింది. ఈ సంఘటన జరగడంతో అటవీ ప్రాంత గ్రామాలైన దామెర కుంట, గుండ్రాత్ పల్లి, మల్లారం, విప్పలపల్లి, నస్తూరుపల్లి, ప్రతాపగిరి గ్రామాల ప్రజలు రాత్రి వేళల్లో ఏదైనా అవసరం రిత్య బయటకు అడుగుపెట్టాలంటే భయాందోళనకు గురవుతున్నారు. ఈ ప్రాంతం నుండి పెద్దపులిని వెంటనే తరలించే విధంగా అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు. పులి సంచారంపై అప్రమత్తంగా ఉండాలి కాటారం అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం కొనసాగుతున్న నేపథ్యంలో పశువుల కాపర్లు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కూలీలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతంలోకి వెళితే కర్రకు గజ్జలు కట్టి శబ్దం, అరుపులు చేస్తూ వెళ్లాలని కోరారు. పంటల రక్షణకు కంచెలు ఏర్పాటు చేయవద్దని కోరారు. పులి సరిహద్దు దాటే వరకు పశువులను మేత కోసం అడవిలోకి తీసుకు వెళ్ళవద్దని సూచించారు.

### నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను

# వంద శాతం నెరవేరుస్తా



**ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**జఫర్ గడ్ మండలంలోని అన్ని గ్రామాలకు గోదావరి జలాలు తీసుకువస్తా**

**జఫర్ గడ్ మండలంలో 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్**

**సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి**



జఫర్ గడ్, మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో 100 శాతం పూర్తి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని మండల పార్టీ అధ్యక్షులు నూకల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 16వ తేదీన నిర్వహించే భారీ బహిరంగ సభస్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ దిశను మార్చే సభ, అభివృద్ధికి దోహదం చేసే సభ అని కావున నియోజకవర్గప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో నియోజకవర్గప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చందుకు, నియోజకవర్గ అభివృద్ధికి చిత్తశుద్ధితో పని చేస్తున్నానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతీ ఎకరాకు సాగు నీరు, ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు, ప్రతీ గ్రామానికి బీటిరోడ్లతో పాటు అనేక అభివృద్ధి పనులను చేయాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్లపైగా నిధులు తీసుకువచ్చానని తెలిపారు. ఈ 800కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయడానికి ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట వేసి అత్యధిక నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి గారికి మనందరం ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. బహిరంగ సభకు భారీ జన సమీకరణ చేసి నియోజకవర్గంలో మన బలంఏంటో చూపించాలని అన్నారు. ఇంకా 4రోజుల సమయం మాత్రమే ఉందని కావున ఏ గ్రామంలోని నాయకులు ఆ గ్రామంలో మహిళలు, రైతులను పెద్ద సంఖ్యలో తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సభ మన నియోజకవర్గదిశను మార్చే సభ అని కావున ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ముందు ఉండి నడవాలని, మనందరం కలిసి 16న జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, డిసిసి కార్యదర్శి అన్నెబోయిన బిక్షపతి, మాజీ ఎంపీపీ మనోజ్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు ఆన్నెం బ్రహ్మారెడ్డి, గుజ్జారి రాజు, తాజా మాజీ ఎంపీపీ సుదర్శన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఇల్లందుల బాబు, భూక్య సురేష్, జిల్లా నాయకులు రాజేష్ నాయక్, సుధాకర్ బాబు, అయోధ్య, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పేదరికం అడ్డు కాదు

పర్వతగిరి (మార్చి 11) సూర్యా న్యూస్ : విద్యార్థులు కష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జి డబ్ల్యూ ఎం సి మాజి కార్పొరేటర్ మరియు ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ ఇన్చార్జి బోడ డిన్నా అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో స్వేరోస్ నాయకులు గారే జయరాజ్ ఆద్వర్యం లో పదవత రగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదు అని అమ్మాయిలు ఆత్మవిశ్వాసం తో జీవితం లో ముందుకెళ్లాలని అన్నారు. పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు లు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష సమయం సమీపిస్తునందున ఆందోళనకు, ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చని అన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా మాట్లాడుతూ మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పదవతరగతి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, వరంగల్



జిల్లా నాయకులు తేజస్వీని, జోనల్ నాయకులు యకయ్య, బానోత్ రమేష్, రాహుల్, తదీతరులు పాల్గోన్నారు.





# సృష్టిలో మహిళ వ్యక్తి కాదు ఒక శక్తి

తొర్రూర్ మార్చి 11 మేజర్ న్యూస్ (సూర్య): మహిళలు సృష్టిలో సగభాగమని సమాజంలో మహిళ వ్యక్తి కాదు ఒక శక్తి అని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు మండలం సన్నూరు ఎక్స్ రోడ్డు వద్ద రెడ్డి ఫంక్షన్ హాల్ లో, వేట ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సమాజానికి నిలువెత్తు ప్రేరణగా పురుషులకంటే తక్కువ కాకుండా, అన్ని రంగాల్లో మహిళలు తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని తెలిపారు. ప్రతి మహిళ తన లక్ష్యాలను సాధించేందుకు ధైర్యంగా ముందుకెళ్లాలి, ఎలాంటి అడ్డంకులైనా ఎదుర్కొని, విజయాన్ని సాధించగలరని సూచించారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంస్కరణలకు తోడ్పాటు కోసం సమాజంలో మహిళల భద్రత, ఆర్థిక స్వావలంబన, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో మరిన్ని సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వేట ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాధికారత అనేది కుటుంబాల అభివృద్ధికి పునాది అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు సాగితే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ వేడుకను మహిళల ప్రగతికి సోపానాలు కావాలన్నారు., మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని కోరారు. వేట ఫౌండేషన్ మహిళల అభివృద్ధికి కృషి చేస్తుందని వారికి శిక్షణ, ఉపాధి అవకాశాలు, మద్దతు వంటి సేవలు అందిస్తామని తెలిపారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళల భాగస్వామ్యం పెరగాలి – అందుకు కుటుంబం, సమాజం అందరూ సహకరించాలని కోరారు. భవిష్యత్తులో మహిళలకు మరింత సహాయం



చేయడానికి వేట ఫౌండేషన్ సిద్ధంగా ఉంది – మహిళా సాధికారత కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు. వైద్య, విద్య, క్రీడా, రాజకీయ, సేవా రంగాల్లో గుర్తింపు పొందిన మహిళలతో తమ అనుభవాలను పంచుకున్నారు. సమాజంలో మహిళలకు మరింత ప్రోత్సాహం అవసరమని పురుషులతో సమానంగా అవకాశాలు దొరకాలని అభిప్రాయపడ్డారు. దానికి అటు ప్రభుత్వం ఇటు స్వచ్ఛంద సంస్థలు మరింత మద్దతు ఇవ్వాలి ఆమె కోరారు. అనంతరం మహిళా మణులకు శాలువలతో సన్మానం చేసి, అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి హాజరైన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మండల ముఖ్య కార్యకర్తలు వివిధ మండలాల మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్లుండి చూడలేని కాబోది హరీష్ రావు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 11, మేజర్ న్యూస్ సూర్య: కళ్లుండి చూడలేని కాబోది హరీష్ రావు అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమ కొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ అబద్దాన్ని నిజం చేయటంలో కేటీఆర్, హరీష్ రావులు దిట్ట అన్నారు. సభ పేరుతో అలీబాబా చోర్ ముఠా వస్తుందని పేర్కొన్నారు. ప్రజలను మోసం చేయడానికి సభ పేరుతో దొంగల బ్యాచ్ వస్తుందని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరంగల్ వచ్చిన ప్రతి సారి మమ్మల్ని మాటలతో మోసం చేశారని తెలిపారు. రాజకీయం మీకు బీఆర్ఎస్ కు వ్యాపారం లాంటిదని రాజకీయం మాకు ప్రజా సేవాలంటిదని అన్నారు. ప్రమాదకరమైన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అధికారం కోసం ఎంత మందినైనా మోసం చేస్తారని చెప్పారు. పదేళ్లలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వ లేదని తెలిపారు. పదేళ్లలో కాంగ్రెస్ నాయకుల పై ఇష్ట రాజ్యంగా కేసులు పెట్టింది మీరు కాదా అని ప్రశ్నిం చారు. రాష్ట్ర స్థాయి నాయ కత్వం లేకపోయినా వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించారని తెలిపారు. కోవర్టు రాజకీయాలు చేసి రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే సహించేది లేదన్నారు. ఉద్యమాల జిల్లా , సమైక్య జిల్లా ను మీ రాజకీయ ఉనికి కోసం 6 జిల్లాలుగా విభజించారని చెప్పారు. ఐదేళ్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉంటారని చెప్పారు. బీజేపి పార్టీకి కొమ్ముకాసే బీఆర్ఎస్ ఆత్మగౌరవం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జిల్లాలో ముమ్మరంగా ఎల్ఆర్ఎస్, క్రమబద్ధీకరణ ప్రక్రియ

**అర్హులైన ప్రతి ఒక్కరూ 25 శాతం సబ్సిడీ వినియోగించుకోవాలి**

**లే అవుట్లను క్రమబద్ధీకరించు కోవాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 11,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రభుత్వం ప్రవేశపెట్టిన లే అవుట్లా క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ పథకం 25% సబ్సిడీ, జిల్లాలో వేగంగా కొనసాగుతుందని, ఇంకా అర్హులైన లబ్ధిదారులు వెంటనే వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మంగళవారం తెలిపారు. జిల్లాలోని మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ పరిధిలలో ఎల్ ఆర్ ఎస్, ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, నోముల రవీందర్, అందజేశారు, తొర్రూరు, డోర్నకల్, గ్రామపంచాయతీ పరిధి లలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి లబ్ధిదారులు ప్రొసిడింగ్ కాపీలను పొందుతున్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్



మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్, వివిధ అభివృద్ధి పనులు, కేజీవిభి పాఠశాల ను తనిఖీ చేశారు.జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, అన్ని వసతి గృహాలలో క్రమం తప్పకుండా మెనూ ప్రకారం డైట్ను అందించాలని, సూచించారు, ఇప్పటికే ఎల్ఆర్ఎస్ కట్టిన వారికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ల ద్వారా



సమాచారం అందించి ఈ యొక్క పథకం వినియోగించుకోవడానికి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు.క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోవాలని సూచించారు.



# క్యూర్ వెల్ హాస్పిటల్ లో దారుణం

## బాలింత మృతి కి వైద్యులే కారణం అంటు బందువుల ఆరోపణ

వరంగల్ ప్రతినిధి మార్చి11 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వలన నిండు బాలింత ప్రాణాలు పోయాయి. వైద్యురాలి నిర్లక్ష్యంతోనే మృతి చెందినట్టు మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ మంగళవారం ఉదయం ఆస్పత్రి ముందు ఆందోళన చేపట్టారు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం జింకల రాజుకు ప్రవళిక (25)తో 2019లో వివాహం జరిగింది.2020లో ప్రవళిక గర్భం దాల్చి బాబుకు జన్మనిచ్చింది.మళ్లీ ఐదేళ్ల తర్వాత గర్భం దాల్చిన ప్రవళిక క్యూర్ వెల్ ఆస్పత్రికి ప్రతినెలా వెళ్తూ వైద్య పరీక్షలు చేయించుకుంటుంది.ఈ క్రమంలో సోమవారం ఉదయం శస్త్రచికిత్స నిర్వహించిన సదరు వైద్యురాలు ప్రవళిక కు పాప పుట్టిందని,తల్లీ బిడ్డా క్షేమంగా ఉన్నారని ఆమె కుటుంబీకులకు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ప్రవళికకు తీవ్ర రక్తస్రావం జరుగుతోందని, రక్తం అవసరం ఉంది తీసుకురావాలని సూచించారు. అందుకు ప్రవళిక భర్త రాజు, ఆమె సోదరుడు కర్రె ప్రవీణ్ సుమారుగా సాయంత్రం ఆరు గంటల వరకు క్యూర్ వెల్



ఆస్పత్రి సమీపంలోని ఓప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ లో అరుదుగా దొరికే నాలుగు యూనిట్ల ఏ పాజిటివ్ బ్లడ్ సేకరించి వైద్యులకు అందించారు. అదే సమయంలో రాజు ను పిలిచి గర్భసంచి తొలగించి ప్రవళికకు మెరుగైన వైద్యం అందిస్తామని అందుకు, గాను నో అబ్జెక్షన్ పత్రాలపై సంతకం చేయాల్సి ఉంటుందని వైద్యురాలు తెలపడంతో ఆయన సరేనని సంతకం చేశాడు.సాయంత్రం ఏడు గంటల సమయంలో ఆమె బాగానే ఉందని వైద్యులు తెలవడంతో కుటుంబ సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు.తిరిగి రాత్రి 9 గంటల సమయంలో ప్రవళిక పరిస్థితి విషమంగా ఉందని, ఆమె శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతోందని తెలిపి ఆమెను మరో ఆస్పత్రికి తరలించాలంటూ ఆక్సిజన్ సిలిండర్తో అంబులెన్స్ ద్వారా నగరంలోని మరో ప్రైవేటు ఆస్పత్రికి వైద్యులు తరలించి,సీపీఆర్ చేస్తున్న క్రమంలో ప్రవళిక మృతి చెందినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు.

### ప్రవళిక మృతి పై... బందువుల ఏమంటున్నారు

వైద్యులు తెలిపిన విషయం చాలా తప్పని,జరిగిన అసలు విషయాన్ని దాసిపెట్టారని అంటున్నారు. మృతి రాలి బందువులు మాత్రం మొత్తం ఐదుగంటల పాటు ప్రవళిక కు శస్త్రచికిత్స, వైద్యం పేరుతో వైద్యులు నానా




హంగామా చేసి మృతదేహాన్ని మరో ఆస్పత్రికి తరలించి చనిపోయినట్లు చెప్పారని బాధిత కుటుంబీకులు కన్నీరు మున్నేరుగా విలపిస్తున్నారు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా మరొక హాస్పిటల్ కి తరలిస్తుండగా మృతురాలి తమ్ముడు ప్రవీణ్ పరిగెత్తుకుంటూ అంబులెన్స్ వెనకాల వెళ్తూ కాలు జారి పడి పోవడంతో కాలు విరిగింది. దీంతో అతన్ని హాస్పిటల్ లో జాయిన్ చేశారు.బాగానే ఉందని చెప్పి మళ్లీ మరో ఆసుపత్రికి తరలించి మరణించింది అని చెబుతున్నారని, కుటుంబ సభ్యులు లేకుండా ఆంబులెన్స్ లో వైద్యులు ఎలా తీసుకెళ్తారని బాధితులు ఆస్పత్రి యాజమాన్యాన్ని ప్రశ్నిస్తుండగా అక్కడికి చేరుకున్న పోలీసులు మాత్రం బాధిత కుటుంబానికి సర్ది చెబుతూ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి సర్ది చెబుతూ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యానికి వత్తాసు పలకడం గమనార్హం.కాగా దీనిపై ఆస్పత్రి డాక్టర్ రాకేష్ ను వివరణ అడిగేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని బందువులు ఆరోపిస్తున్నారు.కాలం చెల్లిన ఫైర్ సెఫ్టీ, జర్నలిస్టుల పై ఆస్పత్రి వారి దురుసు ప్రవర్తన ఆస్పత్రిలో ఉన్న ఫైర్ సేఫ్టీ పరికరం కాలం చెల్లినట్లు ఉండగా దానిని ఫొటో తీసి దానిని డాక్టర్ కి తెలియజేసే క్రమంలో ఆస్పత్రి మేనేజర్ సిద్దు అనే ఉద్యోగి వచ్చి మీరు ఎవరు మీకేం అవసరం అంటూ దురుసుగా ప్రవర్తించాడని అక్కడ ఉన్న జర్నలిస్టులు తెలిపారు.





# శ్రీరామ్ సాగర్ కాలువ ద్వారా రబీ పంటలకు సాగునీరందించాలి

### వరంగల్ కలెక్టర్ సత్య శారద దేవి



రాయపర్తి,మార్చి 11(మేజర్ న్యూస్ సూర్య):శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ డిబిఎమ్ 54, 57 కాలువ ల ద్వారా రబి పంటలకు రైతులకు సమృద్ధిగా సాగు నీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి అధికారులను ఆదేశించారు.మంగళవారం మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను వరంగల్ కలెక్టర్ సత్య సరదా దేవి సందర్శించారు ఈ సందర్భంగా రిజర్వాయర్ నీటి విలువ సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి విడుదల విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకొని రబీ కాలానికి పంట చేతికొచ్చే వరకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా సాగునీరు అందించాలని అన్నారు. అనంతరం మహబూబ్నగర్, ఊకల్, గట్టికల్, జగన్నాథపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి వ్యవసాయ పంట పొలాలకు సాగునీరు అందుతున్న తీరును పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగుజాగ్రత్తలు పాటించాలని ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు ఆమె వెంట జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఇరిగేషన్ ఈఈ రమేష్ బాబు, డిఈ కిరణ్ కుమార్, తహసిల్దార్ ఏం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, ఇరిగేషన్ ఏఈలు బాలదాస్, మల్సూర్ నాయక్,ఆర్ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పూడికతీత మట్టి తరలింపు వేగవంతంగా జరగాలి

### హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద

హనుమకొండ, మార్చి 11, మేజర్ న్యూ సూర్య: భద్రకాళి చెరువు పూడిక తీత మట్టి తరలింపు ప్రక్రియ వేగవంతంగా జరగాలని హనుమ కొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు పి.ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద లు అన్నారు. మంగళవారం భద్రకాళి చెరువు లో పూడికతీత పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్





అశ్విని తానాజీ వాకడే తో కలిసి పరిశీలించారు. భద్రకాళి చెరువు నుండి పూడికతీత మట్టి తరలింపు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలకు సంబంధించి వేస్తున్న ఫార్మేషన్ రోడ్డు పనులు, మట్టి తరలించేందుకు ఇచ్చే వాహనాల కూపన్లను పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత మట్టిని ఎంత తరలించారనే వివరాలను నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసు కున్నారు. చెరువులో నుండి కట్టవరకు చేపట్టిన ఫార్మేషన్ రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద లు మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడికతీత మట్టి తరలింపును అధికారులు వేగవంతం చేయాలన్నారు. పూడికతీత మట్టి ని బుధవారం నుండి ప్రారంభించాలన్నారు. పూడికతీత మట్టి పనులు జరుగుతున్న



ప్రాంతంలో విద్యుత్తులైట్లను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలింపు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పూడికతీత మట్టి పనులు సజావుగా సాగేటట్టు అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్, డీఈ హర్షవర్ధన్ , కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీం రావు, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# కొమ్మాల జాతరకు రండి

## కొండా దంపతులనును ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

గీసుగొండ మార్చి 11 మేజర్ న్యూస్ (సూర్య) కొమ్మాల శ్రీ లక్ష్మీనరసిం హస్వామి జాతర హోలీ పర్వదినం సందర్భంగా ప్రారంభం కానున్న నేపథ్యం లో మార్చి 14 హోలీ రోజు సాయంత్రం కొమ్మాల జాతర ప్రారంభోత్సవానికి దేవాదాయ,అటవీ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు రావాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు కొండా దంపతులకు ఆహ్వాన పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రడం భరత్,అల్లం బాలకిషోర్ రెడ్డి,వీరగోని రాజ్ కుమార్,గోపాల్ నవీన్ రాజ్,డోలె చిన్ని తదితరులు ఉన్నారు.కాగా కొండా వర్గాస్ రేవూరి వర్గం కొమ్మాల జాతరలో ప్రభబండ్లతో తమ ఆధిపత్యం చూపించనున్నాయి.

## ఎన్.హెచ్.ఆర్.సి వరంగల్ జిల్లా చైర్మన్ గా గంగుల అశోక్



గీసుగొండ మార్చి11 మేజర్ న్యూస్ (సూర్య)మానవ హక్కుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షునిగా 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన గంగుల అశోక్ ను నియమిస్తూ స్టేట్ చైర్మన్ బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అశోక్ కి అందజేశారు.తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్ హెచ్ ఆర్ సి సంస్థలో తన కర్తవ్యాన్ని క్రమశిక్షణతో నెరవేస్తానని తెలిపారు.ఎల్లప్పుడూ రాష్ట్ర అధ్యక్షులు,జిల్లా తోటి సభ్యులకు అన్ని విధాలుగా సహకారం అందజేస్తానని అన్నారు.పేద ప్రజల తరపున చట్టపరమైన దిశలో మానవ హక్కుల చర్యలో తోడ్పాటును నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఆపదలో ఉండే ఈ వ్యక్తికైనా ఎన్ హెచ్ ఆర్ సి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

# మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

## ఊకల్ నాగేంద్ర స్వామి,పంచముఖ ఆలయాల్లో ప్రత్యేక పూజలు



గీసుగొండ మార్చి 11 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల జరిగిన టీచర్స్ ఎం.ఎల్.సి ఎన్నికల్లో పిఆర్టీయు అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డి విజయం సాధించడంతో ఊకల్ హవేళీ గ్రామంలోని సుప్రసిద్ధ శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఊకల్ హవేలీలోని శ్రీ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు స ముద్రాల సుదర్శన చార్యులు సూచన మేరకు విజయకంకణ ,దారణ ధరించా నని, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో అఖండ మెజారిటీతో విజయం సాధించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి,స్వామి వారి విజయకంకణదార ఉద్వాసన, స్వామివారి మొక్కులు తీర్చుకున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అడప రామారావు,రాజ యుగేందర్, ఉపాధ్యాయులు కర్ణకంటి రామ్మూర్తి,గీసుగొండ మండల అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి ఉడత రాజేందర్,కొమ్మాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు రతన్ సింగ్, కార్యదర్శి రవీందర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షురాలు మాలతి, స్వరూప రాణి,పాక శ్రీనివాస్,తిరుపతి రెడ్డి రాజన్న, కృష్ణవేణి,బిందు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

పర్వతగిరి( మార్చి 11 )సూర్య న్యూస్: పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుగ్గాల వసంతరావు సోమవారం ప్రమాద వశాత్తు చెరువులో పడి మరణించారు వారి నివాసానికి వ ర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు వెళ్లి భౌతిక దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతుడి అల్లుడు వెంగళరావు ను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టిపిసిసి లీగల్ వైస్ చైర్మన్ నిమ్మని శేఖర్రావు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనిల్ రావు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముదురుకుల్ల రమేష్ మండల నాయకులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లో చిరుతల రామాయణం



కాళేశ్వరం మార్చి 11 (మేజర్ న్యూస్ సూర్య) : శ్రీరామ పట్టాభిషేక బృందం ఆధ్వర్యంలో భూపాల్ పల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరం లో చిరుతల రామాయణం ప్రదర్శన ప్రారంభించారు. గురువు కట్టకోళ్ల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో 30 మంది రామాయణంలోని వివిధ పాత్రలను పోషిస్తూ ఐదు రోజులపాటు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. సోమవారం రాత్రి నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన హోలీ పౌర్ణమి రోజు శ్రీరామ పట్టాభిషేకంతో ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు. అంతరించిపోతున్న జానపద కళలకు రూపం ఇవ్వాలని, ప్రజలకు రామాయణ ఇతిహాసాన్ని తెలపాలని గత కొద్ది సంవత్సరాలుగా ఈ రామాయణ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు గురువు అశోక్ కుమార్ తెలిపారు. ఈ ప్రదర్శన తిలకించడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు అధికంగా వస్తున్నారు. అసలే ఎండాకాలం రాత్రి సమయంలో రామాయణ ప్రదర్శన ఉండడంతో పలువురు ప్రజలు చాపలు పరచుకొని ప్రదర్శన తిలకిస్తూ అక్కడే నిద్రిస్తున్నారు.

# స్పందనకు వందనం.. హెచ్చరిక ఫ్లెక్సీలు ఏర్పాటు

### 'సూర్య' కథనానికి స్పందన

### ఆర్అండ్‌బి అధికారులు మలుపుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు

### ప్రజలు,వాహనదారులు అధికారులకు కృతజ్ఞతలు

రేగొండ,మార్చి 11,మేజర్ న్యూస్ (సూర్య) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటంచ బ్రహ్మోత్సవాలకు వెళ్లే ప్రధాన మార్గాల్లో ఒకటైన భాగీర్తిపేట క్రాస్ రోడ్డు గుండా జాతర మార్గంలో మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి.ఈ







కథనం 'సూర్య' లో ప్రచురితం కాగా అధికారులు స్పందించి మరమ్మత్తులు చేశారు. అయితే ఆ మరమ్మతుల పై ఈ నెల 09వ తేదీన 'సూర్య' ప్రధాన సంచికలో 'స్పందించారు.. కానీ.. హెచ్చరికలు మరిచారు' పేరిట ప్రచురితమైన కథనంపై ఆర్ అండ్ బి అధికారులు స్పందించారు. మంగళవారం అధికారులు సిబ్బందితో మూల మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక సూచికంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు.ఇలాంటి ముందస్తు చర్యలు తీసుకొని ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినందుకు ప్రజలు,వాహనదారులు అధికారుల స్పందనకు వందనాలు తెలియజేశారు. ఆర్ అండ్ బి అధికారులు చొరవ తీసుకుని లోతైన గుంతలు,కాలువలు ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా ముందస్తు హెచ్చరికగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినందుకు ప్రజలు,జాతరకు వెళ్ళే భక్తులు,వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ ఆర్


సోమవారం | 10 | మార్చి | 2025 సూర్య ఉమ్మడి వరంగల్ 3

స్పందించారు.. కానీ...

ప్రమాద హెచ్చరికలు మరిచారు

అండ్ బి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పరిశీలన

**25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్**

బచ్చన్నపేట ,మార్చి 11, మేజర్ న్యూస్ సూర్య: ఎల్లారీస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నవారు పూర్తిస్థాయిలో రుసుము చెల్లించి ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. మంగళవారంబచ్చన్నపేట మండలంలోని ఎంపిడిఓ కార్యాలయం, పోచన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం, జనగామ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి, పరిశీలించారు.ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ఆన్లైన్ విధానాన్ని నిశితంగా పర్యవేక్షించి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుముతో పాటు ప్రో-రాటా బహిరంగ స్థలం ఛార్జీలను చెల్లించే వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని తెలిపారు. ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని పేర్కొన్నారు.అలాగే బచ్చన్నపేట మండలంలోని ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన ఓ దరఖాస్తుదారుడి ప్లాట్ ను సందర్శించి, పరిశీలించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీఓ స్వరూప, డీఏఓ రామారావు నాయక్, సంబంధిత శాఖ అధికారులు, వార్డు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతలను కాపాడడంలో విఫలమైన పోలీసులు, నిలిచిపోయిన అభివృద్ధి

**నర్సంపేటలో రోజురోజుకు పెరిగిపోతున్న అధికార పార్టీ నాయకుల అరాచకాలు**

**కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలకు అండగా పోలీసులు**

**కలెక్టర్ , సిపి , డీసీపీ నర్సంపేట లో జరుగుతున్న అరాచకాల పైన ప్రత్యేక సమీక్ష జరపాలి**

**బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



నర్సంపేట,మార్చి11, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట నియోజకవర్గం లో గత 15 నెలలుగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న అరాచకాలు కబ్జాలు దాడుల పైన అధికారులు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రోజురోజుకు మరింతగా పెరిగిపోతున్నాయని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు అండగా స్థానిక సీఐ నిలవడంతో అదే పనిగా నాయకులు రెచ్చిపోతున్నారు అని ఆరోపణ చేశారు. నర్సంపేటలో పోలీసుల తీరు పైన గతంలో సిపికి లేఖలు రాసిన మీడియా సమావేశాలు పెట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఎలాంటి మార్పు లేదని తెలిపారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాల పైన కన్నేసి సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు.పోలీసులు ,రెవిన్యూ మరియు మున్సిపాలిటీ యంత్రాంగం మొత్తం అధికార పార్టీ నాయకులకు పూర్తిగా అనుకూలంగా వ్యవహరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గత 10 సంవత్సరాలుగా అభివృద్ధికి, సంక్షేమానికి, శాంతికి నిలయంగా ఉన్న నర్సంపేట నేడు ఆశాంతి అల్లర్లు అరాచకం వైపు నడవడం దురదృష్టకరం అని అన్నారు. మీడియా ప్రతిపక్షాలు నర్సంపేటలో జరుగుతున్న పరిణామాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్న పరిష్కరించడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది అని అన్నారు. నర్సంపేట పట్టణంలో జరుగుతున్న పరిణామాల పైన, నమోదవుతున్నా కేసుల పైనా నూతనంగా వచ్చిన సిపి , డీసీపీ మరియు కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

## ఎస్సారెస్పీ కాలువలో పడి మృతి చెందిన బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మురళి నాయక్

నెల్లికుదురు మార్చి 11 మేజర్ న్యూస్(సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందనిమహబూబాబాద్ శాసనసభ్యులు





భూక్య మురళి నాయక్ అన్నారు. మంగళవారం మండలం లోని మేచరాజుపల్లి గ్రామానికి చెందినసోమరవుప్రవీణ్ తనకూతురు కుమారుడుమృతి చెందినవిషయం తెలుసుకుని బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మురళి పరామర్శించి, కుటుంబ సభ్యులనుఓదార్చి, ప్రగాఢ సాను భూతి తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వారి కుటుంబానికి అండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటుందనిభరోసా కల్పించారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్,వెలిశాల దేవేందర్ రావు,జంగవంశీ యాదవ్,మండల నాయకులు తదితరులు ఉన్నారు.

# రోడ్డును అక్రమంగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మార్చి 11, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో డిటిసిపి అనుమతులు కలిగి ఉన్న వెంచర్ కు వెళ్లే రోడ్డును అక్రమంగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్లాట్ల కొనుగోలుదారులు, యజమానులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, దేవేంద్రరావు చెల్పురి శ్రీనివాస్, నరసింహారెడ్డిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డు పై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నెంబర్ 670, 71, 72, 73 లలో డిటిసిపి అనుమతితో కొంతమంది వెంచర్ ఏర్పాటు చేసి ప్లాట్లు చేయడం జరిగింది. దీనికి పక్కనే 2014 15 సంవత్సరంలో ప్లాట్లు చేయగా ఎల్ఆర్ఎస్ కూడా






కట్టుకొని ఉన్నాము. ఇదిలా ఉండగా ప్లాట్లకు వెళ్లే రోడ్డును సోమవారం రాత్రి నర్సంపేట పట్టణానికి చెందిన అధికార పార్టీ కొందరు నాయకులు అక్రమంగా రోడ్డును ధ్వంసం చేసి జెసిబి 50 ట్రాక్టర్ల సహాయంతో మట్టిని సమీపంలోని భూములకు తరలించుకున్నారు. అక్రమంగా మట్టిని తరలించి మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో చేశారు స్థల యజమానులు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కొనుగోలు యజమానులతో చర్చించి రాస్తారోకోను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సురేందర్ రాజేష్ సోమలింగం, శ్రీనివాస్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వన దేవతలను దర్శించుకున్న గవర్నర్

## తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పణ



తాడ్వాయి మర్చి 11మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క,సారలమ్మ ను ములుగు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మంగళవారం మేడారం సమ్మక్క - సారలమ్మ కు మొక్కులు,నిలువెత్తు బంగారం సమర్పించి, అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా వారికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పూజరులు ఘనంగా డోలు సన్నాయి వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు మంత్రి సీతక్క, సమ్మక్క సారలమ్మ ల ప్రాశస్త్యం గురించీ గవర్నర్కు వివరించారు. ఆలయ ప్రాంగణంలో గవర్నర్కు పూజారులు జ్ఞాపికను అందజేశారు.మాట్లాడుతూ ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం కొండపర్తి, గ్రామాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని, గ్రామం తనను ఎంతగానో ప్రభావితం చేసిందని గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం,పాఠశాల వాతావరణం అంతర్గత రోడ్లు నిర్మాణం అన్ని మౌలిక వసతుల కల్పన కొసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. అయన వెంట రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్,ఏటూరు నాగారం, ఐటీడిఏ పి. ఓ. చిత్ర మిశ్రా, ఎస్పీ శబరిష్, ఆలయ ఈవో రాజేంద్రం పూజార్ల సంఘం అధ్యక్షులు జగ్గారావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్



లచ్చు పటేల్, అధికారులు పూజారులు తదితరులు పాల్గొన్నారు.





# శాంతి భద్రత సమస్యగా మారిన అసైన్ భూమి

**ముందే చెప్పిన సూర్య దినపత్రిక**

**రెండు పార్టీలను ఆడుకుంటున్న అసైన్డ్ భూమి సంచికతో**

**రెండు వర్గాల పంచాయితీ, రెండు పార్టీల పంచాయతీగా మారిన వైనం**

**ఆ అసైన్డ్ భూమి మాది అంటే మాది అంటూ**

**గొడవకు దిగిన రెండు వర్గాలు**

**గొడవ కాస్త శాంతిభద్ర సమస్యగా మారింది**

**ఇప్పుడే తెలిసింది విచారణ చేస్తాం అంటున్నా అధికారులు**

**సోషల్ మీడియాలో టాప్ రేటింగ్ లో ఉన్న**

**సమస్య తమకు తెలియదు అనడం కొసమెరుపు**




నర్సంపేట, మార్చి 11, మేజర్ న్యూస్ (సూర్య): సూర్య దిన పత్రిక మార్చి 7 తేదిన చెప్పింది, రెండు రాజకీయ పార్టీలను ఆడుకుంటున్న అసైన్డ్ భూమి అని. అధికారులు పరిష్కరించాల్సిన సమస్య చూసి చూడనట్టు వదిలేయడం తో ఆ సమస్య ఈరోజు రెండు వర్గాల మధ్య రాళ్ల దాడికి దారి తీసింది. ఆ భూమి మాది అంటే మాది అంటూ ఒకరు పై ఒకరు రాళ్లు వేసుకునే పరిస్థితి లో పోలీసుల రంగప్రవేశంతో కొంచెం సద్దుమణిగిన ఆ సమస్య ఇప్పటికీ నివూరు గప్పిన నిప్పుల ఉంది.వివరాలకు వెళితే సర్వే నెంబరు 111 రోడ్డు కి దగ్గర ఉండడం తో ఆ భూమి పై రియల్టర్ ల కన్ను పడింది. గత బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుడు రామస్వామి నాయక్ కూడా నర్సంపేట రెవెన్యూ పరిధిలోని మాదన్నపేట రోడ్డులో గల సర్వేనెంబర్ 111/1/91 111/1/92 లలో భూమిని యజమానురాలు రామ అనసూయ దేవి తో 17-01-2019 రోజున విక్రయ ఒప్పందం చేసుకొని కోటి 60 లక్షలు చెలిస్తాడురిజిస్ట్రేషన్ కాకపోవడం తో ఒప్పందం ఆగిపోతుంది. భూమి యజమానురాలైన రామ అనసూయ దేవి మృతి చెందుతుంది. ప్రభుత్వము మారుతుంది. ఆమె వారసులైన రామచంద్ర మోహన్ మరియు అతని కుటుంబ సభ్యులు ఫ్రేమ్ లోకి వస్తారు అధికార పార్టీ నాయకులకు అమ్మకానికి పెడతారు. కొన్న అధికార పార్టీ నాయకులు భూమిలో మేకులు పోసి ముగ్గు పోసి హద్దురాలు ఏర్పాటు చేసి బ్రోచర్ రిలీజ్ చేసి ఏజెంట్ల తో ఇతరులకు అమ్ముతున్నారు అని అలాగే నిర్మాణాలు చేస్తున్నారని మంగళవారం రోజు ఉదయం మంది మార్బలంతో బిఆర్ఎస్ నాయకుడు ఓడిఎంసి చైర్మన్ రామస్వామి నాయక్ భూమి మీదికి ఒక పక్క . మా భూమి కి మీదికే వస్తారా అంటూ భూమి కొనుగోలు చేసిన ఓర్సు తిరుపతి,పంబి వంశీ, పెండం రామనాద్ మంది మార్బలంతో మరో పక్క ఎదురు నిలబడంతో ఘర్షణ వాతావరణం తెలు సుకొని రాళ్లదాడి వరకు దారి తీసింది. రెవెన్యూ మరియు పోలీస్ అధికారుల రంగ ప్రవేశంతో ఆ గొడవ కాస్త సద్దుమణిగినప్పటికీ మళ్లీ ఏం జరుగు తుందో అని నర్సంపేట ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. ఇంత జరుగు తున్నా సోషల్ మీడియాలో టాప్ రేటింగ్ లో చర్చ జరుగుతున్న అధికారులు మాత్రం మాకు ఇప్పుడే తెలిసింది విచారణ చేస్తాం చర్యలు తీసుకుం టామంటూ చిన్న మాటతో ఆ సమస్యను కొట్టి పారేయడం ఇక్కడ కొసమెరుపు. ఆ భూమికి రామస్వామి నాయక్ కి సంబంధ లేదు అని భూమి యజమానురాలైన రామ అనసూయ దేవి వారసులు సోషల్ మీడియాలో ప్రచారం చెయ్యడం తో ఆ భూ సమస్య నర్సంపేట పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది.



# గణపసముద్రానికి మహర్దశ

మొదటి పేజీ తరువాయి..

పర్యటకశాఖ సెక్రటరీ స్మిత సబర్వాల్ కూడా ఈమధ్యే సరస్సు కట్టను పరిశీలించి రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక కాటేజీల నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అదేవిధంగా సాస్కి పథకంలో కోటగుళ్ళకు, గణప సముద్రానికి రామప్ప తో కలిపి నిధులు కేటాయించారు. ఈ నిధులతో కట్టపై లైటింగ్ సిస్టం కోటగుళ్లలో గార్డెనింగ్ సిసి రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక లు సిద్ధ మయ్యాయి. గతవారం పర్యాటకశాఖ ఉన్నతాధికారుల బృందం కోటగుళ్లను, గణపసముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణపురం మండల కేంద్రాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు చేసిన కృషి త్వరలో ఫలించనుంది. ప్రస్తుతం సీసీ రోడ్డు నిర్మాణ పనులు చివరి దశకు చేరాయి. కట్టపై సిసి రోడ్డు నిర్మాణం ఎన్నో ఏండ్ల కలగా మిగిలిపోయినప్పటికీ ప్రస్తుతం పనులు కొనసాగుతుండడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సాస్కి పథకంలో పనులు ప్రారంభమైతే మండల కేంద్రానికి మహర్దశ పట్టనుంది.



# పండుగ అనిల్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### అనిల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

### భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



టేకుమట్ల మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పండుగ అనిల్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా అంకు షాపూర్ గ్రామంలో పండుగ అనిల్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ





సానుభూతిని తెలిపి శ వయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ మాట్లాడుతూ పండుగ అనిల్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేశారని, ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కల్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోట గట్టయ్య, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, ఎంపీటీసీలో పోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మండల నాయకులు వంగ నరేష్, యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు నూనెటి రమేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బొల్లపల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ కొరకు గ్రామసభలు

కాటారం, మార్చి 11, మేజర్ సూర్య న్యూస్: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జాదురావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని పెద్ద చెరువు విస్తీర్ణ కోసం భూ సేకరణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, తాసిల్దార్ నాగరాజు, అధికారుల బృందం కలిసి జాదురాపేట గ్రామంలో 5 ఎకరాల 16 గంటలకు భూ సేకరణ





చేయుటకు గాను గ్రామసభలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక నోటిఫికేషన్ చదివి వినిపించడంతోపాటు ప్రాజెక్టు ద్వారా ప్రభావిత రైతుల నుండి అభ్యంతరాలను స్వీకరించారు. సంబంధిత అధికారులకు రైతులు అభ్యంతరాలను పరిశీలించి పరిష్కార చర్యలు తీసుకున్న విధంగా సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ గౌడ్, ఆర్ ఐ వెంకన్న, సీనియర్ అసిస్టెంట్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నను హతమార్చిన కేసులో తమ్ముడికి జీవిత ఖైదీ



కాటారం, మార్చి 11, మేజర్ సూర్య న్యూస్: ఆస్తిలో వాటా అడుగుతున్న అన్నను హత్య చేసిన తమ్ముడికి భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు జీవిత ఖైదీ, పదివేల జరిమానా విధించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం కాటారం మండలం గంగారం గ్రామములో మారుపాక అశోక్, మారుపాక నాగరాజు అన్నదమ్ములు స్వగ్రామంలో ఇంటిస్థలం ఉండగా నిందితుడు అశోక్ అతని అన్న మారుపాక నాగరాజు వీరి తల్లి మారుపాక శంకరమ్మ సమానంగా పంచుకున్నారు అట్టి స్థలంలో తన వాటాకు వచ్చిన స్థలాన్ని మృతుడు మారుపాక నాగరాజు చిన్న ఇల్లు నిర్మించుకున్నాడు నిందితుడు మారుపాక అశోక్ త్రాగుడుకు అలవాటుపడి తన వాటాకు వచ్చిన భూమిని అమ్ముకొని ఖర్చు చేసుకున్నాడు అప్పటి నుండి అశోక్ తన అన్నను అతను కట్టుకున్న ఇంటిలో వాటా వస్తుందని అతనిని ఇబ్బందులకు గురిచేస్తూ చంపుతానని బెదిరించగా అతను గ్రామము నుండి కుటుంబంతో సహా వెళ్ళిపోయి వేరే గ్రామంలో బ్రతుకుతున్నారు. 2019 సంవత్సరం మే నెల 10 తారీకున ఎంపీటీసి ఎలక్షన్ లో ఓటు వేయడానికి తన ఊరు గంగారం రాగా నిందితుడు రాగ ఇంటి స్థలం విషయంలో తన అన్నతో గొడవపడి ఖాళీ బీరు బాటిల్ పగులగొట్టి తన అన్న గొంతులో పొడవగా చనిపోయినాడు మృతుని భార్య మారుపాక సరిత కాటారం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ధరఖాస్తు అప్పటి కాటారం స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఉన్న హెడ్ కానిస్టేబుల్ మహేందర్ నిందితుని పై హత్య కేసు నమోదు చేశారు. తదుపరి అప్పటి కాటారం సీ ఐ శివప్రసాద్ నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారు. తదుపరి సీ ఐ గా వచ్చిన హతీరామ్ ధర్యాప్తు చేసి సరియైన సాక్ష్యాదారాలతో కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు. కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ వాదనలు వినిపించగా కోర్ట్ లైజన్ ఆఫీసర ఏ ఎస్ ఐ గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్లు రమేష్, వినోద్ లు సాక్షులను సరిమైన సమయంలో కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితునిపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణబాబు నిందితునికి జీవిత ఖైదు విధిస్తూ పదివేల రూపాయలు జరిమాన వేశారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కాటారం డి.ఎస్.పి రాంమోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జుణ రావు , కాటారం ఎస్సై అభినవ్ అప్పటి దర్యాప్తు అధికారులను భూపాలపల్ల ఎస్పీ కిరణ్ ఖరే అభినందించినారు.

## బాల రాజ్ యాదవ్ కు సన్మానం చేసిన బూరుమడ్ల యాదవ సంఘం సభ్యులు



పర్వతగిరి( మార్చి 11) సూర్యా న్యూస్: పర్వతగిరి మండలంలోని బూరుమడ్ల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న పట్నాలను నిర్వహించారు ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ చీఫ్ గోట్ ఫెడరేషన్ ఎక్స్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ హాజరైనారు. బాలరాజు యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం పటిష్టతకు ప్రతి ఒక్కరు బాధ్యులు కావాలని అన్నారు. టిఆర్ఎస్ పాలనలోని యాదవులకు ప్రత్యేకమైన గుర్తిం పుని ఇచ్చారని గుర్తు చేశారు.రాబోయే రోజుల్లో మళ్లీ కెసిఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు అవుతుందని ధీమా వ్యక్తం చేశారు.బూర్గుమడ్ల గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు దూదిమెట్ల కుమార్ యాదవ్ వేల్పుల శ్రీను పెద్దబోయిన వెంకన్న మాడెం కుమార్ శ్రీనివాస్ యాకయ్య వెంకన్న నాగరాజు కలిసి శాలువాతో సన్మానించారు.

## విత్తనాలు పెస్టిసైడ్స్ సమగ్ర వివరాలను స్టాక్ బుక్ లో నమోదు చేయాలి

### జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



రాయపర్తి,మార్చి11(మేజర్ న్యూస్ సూర్య): ఎరువులు,విత్తనాల సమగ్ర వివరాలను స్టాక్ బుక్ లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పురుగుమందుల డీలర్లకు ఆన్లైన్లో పురుగు మందుల స్టాక్ వివరాలు ఏ విధంగా నమోదు చేయాలనే విషయంపై ట్రైనింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ ఫర్టిలైజర్స్ యజమానులు సేల్ ఇన్ వాయిస్ స్టాక్ రిజిస్టర్లు ఇన్వాయిస్ లో సరిగ్గా మెయింటైన్ చేసుకోవాలని అన్నారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా మండల వ్యవసాయ అధికారులు చూడాలని అన్నారు.ఈకార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రాజేష్,మనస్విని, ఫర్టిలైజర్స్ షాప్స్ యజమానులు అల్లాడి సతీష్ మర్రి రాజేందర్ మధు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



రాయపర్తి, మార్చి 11(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల అనారోగ్యాలతో మరణించగా మంగళవారం బాధిత కుటుంబాలను బి ఆర్ ఎస్ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఓదార్చరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎండి అషరఫ్ లేతకుల రంగారెడ్డి, బందెల బాలరాజు, గారే నర్సయ్య,ఐత రాంచందర్, ముద్ర బోయిన సుధాకర్, చందు రాము యాదవ్,ఐత కుమార్, గారే వెంకన్న, ఎనగందుల యాదగిరి, సంకినేని ఎల్ల స్వామి, , తదితరులు పాల్గొన్నారు.

# అవినీతినికి పాల్పడే ఉద్యోగులు,అధికారులపై చర్యలు తప్పవు

ప్రజా ప్రతినిధులు, అధికారులు

డబ్బులు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు

ప్రభుత్వానికి చెడ్డపేరు  తెస్తే సహించేది లేదు

మార్చి నెలాఖరులోగా ప్రతి పని

ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలి

వేసవి తాపం ఎక్కడ కనిపించకుండా చూడాలి

మున్సిపల్ కార్పొరేషన్ ప్రక్షాళన తప్పనిసరి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హనుమకొండ, మార్చి 11 ,మేజర్ న్యూస్ సూర్య: కొత్త బడ్జెట్ ప్రవేశపెట్టే క్రమంలో నియోజవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను ప్రారంభించాలని  వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు  నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం కుడా  కార్యాలయంలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజవర్గ సమీక్ష సమావేశంలో నగర మేయర్  గుండు సుధారాణి, కుడా చైర్మన్  ఇనుగల వెంకట్రామ్ రెడ్డి, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లతో కలిసి సమీక్షించారు. నగరంలో పెండింగ్ లలో ఉన్న పనులను త్వరితగతిన ప్రారంభించాలని, స్మార్ట్ సిటి నిధుల ద్వారా జరుగు తున్న పనుల పురోగతిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. రోడ్డు విస్తరణ , అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి రెండు పడకల ఇళ్లు ఇచ్చేలా చూడాలని కోరారు. నిజమైన అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి బండ్ పనులు 75 శాతం జరిగిందని అధికారులు ఎమ్మెల్యే  దృష్టికి తీసుకొచ్చారు.



### వేసవికాలం ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి ...

వేసవికాలం సమీపించిన సమయంలో నగరంలోని ప్రజలకు ఎటువంటి నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే నాయిని ఆదేశాలు జారీ చేశారు. మూతబడిన బోర్లను వెంటనే మరమత్తులు చేయాలని, అవసరం ఉన్న ప్రాంతాల్లో కొత్త బోర్లకు అనుమతులు మంజూరు చేయాలని సూచిం చారు. వేసవితాపం తీర్చేందుకు మూడు నెలలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలకు నియోజవర్గంలో ఉన్న 24 ప్రధాన పార్కులలో మరమత్తులు చేపట్టాలని సూచించారు. మున్సిపల్ , కుడా , ఉద్యానవనం శాఖ అధికారులు సమిష్టిగా నగరంలో మొక్కల పెంపకం,పచ్చదనం పై నూతన ఒరవడికి నాంది పలకాలని కోరారు. చాలా చోట్ల మొక్కలు నాటాల్సిన ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయడం వల్ల మొక్కల పెరుగుదల లేదని అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ప్రక్షాళన చేయాలని,అవినీతికి పాల్పడుతున్న అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ప్రజా ప్రతినిధులు,అధికారులు అవినీతికి పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సమీక్షలో చేపట్టిన అంశాల పట్ల అధికారులు కింది స్థాయి ఉద్యోగులతో క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజా పాలన సాగించాలని అన్నారు. సమీక్ష సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్ సంఘం మండల అధ్యక్షునిగా సతీష్



రాయపర్తి, మార్చి 11( మేజర్ న్యూస్ సూర్య) వరంగల్ జిల్లా రాయపర్తి మండల ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షునిగా సతీష్ ఫర్టిలైజర్ షాప్ యజమాని అల్లాడి సతీష్, ఉపాధ్యక్షునిగా తాళ్లపల్లి మధుసూదన్, కార్యదర్శిగా కసర బోయిన రాజు, కోశాధికారిగా ఉప్పుగల్లు సురేం దర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అల్లాడి సతీష్ మాట్లాడుతూ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ వ్యాపారులకు ఏమైనా  సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మధు మొగ్రి రాజేందర్ చెడిమిళ్ళ అశోక్ రమేష్, సంపత్,రాజశేఖర్,అనిల్, నారాయణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

నెక్కొండ మార్చి 11: నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామంలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నెక్కొండ ఏడిఈ శ్రీధర్ ఏఈ చిరంజీ వులు ,లైన్మెన్ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా రైతులతో ఏడిఈ శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ అధికారులకు సహకరించి రైతులు నిరంతర నిరాటంకంగా విద్యుత్ సరఫరా పొందాలన్నారు. పంట పొలాల వద్ద రైతులే ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడైనా విద్యుత్ తీగ లు జారిపోయి ఉన్నట్లయితే తమ దృష్టికి తేవాలని కోరారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.





## ఏజెన్సీ ప్రాంతంలో జిఓ నెం. 3ని చట్టం చేయాలి

### ఆదివాసి సంక్షేమ పరిషత్

మంగపేట, మార్చి 11, సూర్య(మేజర్ న్యూస్):ఏజెన్సీ ప్రాంతంలో జిఓ నెం.3 ని చట్టం చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు. మంగళవారం మండలంలోని రాజుపేట గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా  పర్శిక సతీష్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్న ఆదివాసిల యువతీ, యువకులకు జిఓ నెం. 3ను చట్టం చేసి  100శాతం ఉద్యోగ అవకాశాలు చదువుకున్న ఆదివాసి నిరుద్యోగులకు కల్పించాలని అన్నారు. ఈ విషయం పై  మంత్రి సీతక్క ప్రత్యేక శ్రద్ధ పెట్టి అసెంబ్లీలో తీర్మానం చేసి అడ్వైయిజరీ కమిటీలో ప్రవేశపెట్టి జిఓ నెం. 3 ని చట్టం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో దశల వారిగా ఉద్యమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.  కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మంగపేట మండల అధ్యక్షులు కుర్సం శివశంకర్, ఉపాధ్యక్షులు సున్నం నరసింహారావు, వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్స కృష్ణ బాబు, రామారావు, కారం వెంకట పున్నయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పర్వతాల శివాలయాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దంపతులు

పర్వతగిరి ( మార్చ్ 11) సూర్య న్యూస్ : పర్వతగిరి లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పర్వతాల శివాలయాన్ని మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఉషా దయాకర్ రావు దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి వచ్చిన బంధువుల కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుడి యొక్క ప్రాముఖ్యత గురించి తోటి బంధువులందరికీ వివరించారు. సందర్భంగా జువ్వాడి వినాయకరావు జువారి నర్సింగరావు పుల్లూరి కిషన్ రావు భారతి కలిపి 6,600 విరాళాన్ని గుడికి అందజేశారు. దాతలను పర్వతగిరి మాజీ సర్పంచ్ చింతపట్ల సోమేశ్వరరావు సన్మానించారు.

## ఆశ వర్కర్ నియామకంపై గ్రామస్తుల ఫిర్యాదు

### విచారణ చేపట్టిన ఉన్నత అధికారులు




రాయపర్తి మార్చి 11 (మేజర్ న్యూస్ సూర్య): వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని గట్టికల్ గ్రామ ఆశ వర్కర్ మాదారపు సుకన్యను అక్రమంగా నియమించారని గ్రామానికి చెందిన దాసరి సువర్ణ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా పై అధికారుల ఆదేశానుసారం మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ అధికారి డిసిహెచ్ఓ రామ్మూర్తి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సుకన్య సర్టిఫికెట్లను ఆమె జాయినింగ్ రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ మాదారపు సుకన్య పై గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టడం జరిగిందని ఇట్టి విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారిని సి హెచ్ ఓ జ్ఞాన సుందరి, సీనియర్ అసిస్టెంట్ నాదిరాం, శ్రావణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ జాగృతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కాటారం, మార్చి 11, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో మాదిగ జాగృతి సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాదిగ జాగృతి సంఘం జిల్లా కన్వీనర్ బోయిని జగన్ మహారాజ్ హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలు ఓటు యంత్రాలుగా కాకుండా రాజ్య సింహాసనం మీద కూర్చునే విధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సీనియర్ నాయకులు బొల్లి రాము, చిట్యాల చంద్రయ్య, చిట్యాల శ్రీనివాస్, చిర్ర సమ్మయ్య, కిరణ్, పొట్ట రాజు, చిర్ర సురేష్, కోరల్ల శ్రీకాంత్, కొయ్యాల నరసయ్య, చిట్యాల ప్రవీణ్, శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై సమీక్ష



హనుమకొండ , మార్చి 11, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వివిధ అభివృద్ధి పనులపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులతో అభివృద్ధి పనులను పూర్తి చేయడంపై సమీక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ, ఖాజీపేట్ బస్ స్టేషన్ స్థలం కేటాయింపు అంశాలపై చర్చించారు. సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహసీల్దార్లు శ్రీపాల్ రెడ్డి, బావ్ సింగ్, బీసీ వెల్ఫేర్ డిడి రామ్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





## మహదేవపూర్ లో గంజాయి పట్టివేత

మహాదేవపూర్ మార్చి 11 (మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా,మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజి గ్రౌండ్ సమీపంలో నిషేదిత గంజాయిని సరఫరా చేస్తూ, తాగుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం మహాదేవపూర్ ఎస్సై కె .పవన్ కుమార్ తన సిబ్బందితో కలిసి గవవర్నమెంట్ డిగ్రీ కాలేజి పరిసర ప్రాంతాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఉండగా, ఉదయం11:30 గంటలకు అనుమానాస్పదంగా ఒక వ్యక్తి నెంబర్ ప్లేట్ లేని బ్లాక్ కలర్ స్ప్లెండర్ ప్లస్ బైక్ మీద డిగ్రీ కాలేజి గ్రౌండ్ కి వస్తున్న మోటార్ సైకిల్ ను ఆపి తనిఖీ చేయగా పెట్రోల్ ట్యాంక్ కవర్ సంచిలో ఒక నలుపు రంగు కవర్ లోఎండిపోయిన గంజాయి సుమారు(625) గ్రాములు లభ్యమైనది. మహాదేవపూర్ కు చెందిన షేక్ లుక్మన్,మహారాష్ట్ర కు చెందిన అహేరి తాలుక, ఆళ్లపల్లి గ్రామంలోని మామాజి వద్ద గంజాయి కొనుగోలు చేసి, అతను కొంచెం తాగుతూ, మిగిలినది, తెలిసిన వాళ్ళకు అమ్మేవాడని తెలిసింది. బైక్ ను మరియు గంజాయిను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి విచారణ అనంతరం కోర్టు కు హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. యువత మత్తు పదార్థాలైన గంజాయికి అలవాటు పడవద్దని, ఒకవేళ తాగినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తప్పవని, యువత బాగా చదువుకొని, మంచి ఉద్యోగాలు సాధించాలని ఎస్సై కే .పవన్ కుమార్ తెలిపారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

### అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి


### జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రీడలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 11 మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అద్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకొని జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసి కంగా ఉత్సాహం కలిగిస్తాయని అదేవిధంగా శారీరకంగా కూడా ఉపయోగపడతాయని క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ ఓటమి చెందితే బాధపడొద్దని గెలుపు వస్తే ఉప్పొంగి పోవద్దని ప్రతి దానిలో గెలుపోటములు సహజమని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి




గీసుగొండ మార్చి 11 మేజర్ న్యూస్ (సూర్య)అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం గీసుగొండ మండలం కొనయమాకుల రైతు వేదికలో 15,16వ డివిజన్ ,గీసుగొండ మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.పేద ప్రజలకు అండగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ,ముఖ్యమంత్రి సహాయనివి పథకాలు నిలుస్తున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని,ఇది పేదల ప్రభుత్వమని తెలిపారు.కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి రియాజుద్దీన్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ప్రమాణ స్వీకారోత్సవానికి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కు ఆహ్వానం

రఘునాథపల్లి మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య:-రఘునాథపల్లి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత ను ఆహ్వానించారు. మంగళవారం హైదరాబాదులోని అరణ్య భవన్ లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోకుల శివకుమార్ ఆధ్వర్యంలో ఆమెను కలిసి సన్మానం చేశారు ఈ సందర్భంగా ఈ నెల 23న రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారం ఉన్నందున ముఖ్యఅతిథిగా పాల్గొనవలసిందిగా ఆమెను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కూరెల్లి ఉపేందర్, మండల అధ్యక్షుడు తుమ్మలపల్లి సోమేశ్వర్, పూర్వ రాష్ట్ర కమిటీ సభ్యుడు గజ్జి వీర వజ్రయ్య, రఘునాథపల్లి పట్టణ కార్యదర్శి పడకంటి రవి ఉన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు అందజేత



రఘునాథపల్లి మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య:-మండల కేంద్రంలోని ఖిలా షాపూర్ కేజీబీవీ మరియు వెల్ది మోడల్ స్కూల్ లోని విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం ఉన్న సుమారు 20 మంది విద్యార్థులను జనగామ జిజిహెచ్ లో పరీక్షించిన అనంతరం కంటి అద్దాలు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కమల్ హాసన్, ఆర్ బి ఎస్ కే జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీవాణి, మండల మెడికల్ ఆఫీసర్ శరత్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజన చట్టాలకు విరుద్ధంగా బహులంతస్తులు

**- ప్రభుత్వ భూములలో అక్రమ కట్టడాలు నిలుపుదల చేయాలి**

**-మండల అధికారులకు వినతి**

**-ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు**



మంగపేట, మార్చి 11, సూర్య(మేజర్ న్యూస్): ములుగు జిల్లా భారత రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ భూభాగంలో మంగపేట మండలం ఏజెన్సీ ప్రాంతం తాహసిల్దార్ ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శి పరిధిలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తు బోర్వెల్ వేస్తున్న గిరిజనేతరుల పై క్రిమినల్ కేసులు పెట్టి వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం తహశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల్లో ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాటి నాగరాజు మాట్లాడుతూ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా 1ఆఫ్1959, 1ఆఫ్1970, పెసా చట్టం గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల్లో ఇల్ల నిర్మాణములు ప్రభుత్వ భూములను అక్రమ పట్టాలు పొందిన గిరిజనేతరులకు నోటీసులు ఇచ్చి, భూమిని నిరుపేదలైన ఆదివాసులకు ఇవ్వాలని అన్నారు.

# జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలి

## మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, మార్చి11,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ నెల 21 జిల్లా కేంద్రంలో నిర్వహించే ఒక్కరోజు దీక్ష కార్యక్రంలో బాగంగా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో తెలంగాణ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ఆద్వ ర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి,అంబాల నారాయణ గౌడ్ మాట్లాడారు. బహుజన పోరాట వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకువెళ్లిన తాటికొండ గ్రామ ప్రముఖులు తాటికొండ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ దాత స్టేషన్ ఘనపూర్ మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ఈ దీక్షలో పాల్గొననున్నట్లు వారు తెలిపారు. కావున ఈ దీక్షలో గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ నాయకులు ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ సానాది సంధ్యరాజు, రిటైర్డ్ హెచ్ ఎం ఉబ్బని బిక్షపతి, బహుజనుల రాష్ట్ర అధ్యక్షుడు అక్కనపెల్లి వెంకటేశ్వర్లు, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఐలోని సుధాకర్ గౌడ్,తాటికొండ బహుజనూలు, మేధావులు పాల్గోన్నారు.



## సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలి

## యూటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం డోర్నకల్



డోర్నకల్ మార్చ్ 11: మేజర్ న్యూస్ (సూర్య)ఉపాధ్యాయులు నిర్వహించిన కులగణన సర్వే డబ్బులను వెంటనే చెల్లించాలని టీ.ఎస్ యుటిఎఫ్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ అజీజ్,శివప్రసాద్ లు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం నవంబర్ నెలలో నిర్వహించిన సర్వేనుఉద్యోగులు ఉపాధ్యాయులు ఎన్నో వ్యాయ,ప్రయాసాలకు ఓర్చి పూర్తిచేసిన నేటివరకు వారికి చెల్లించవలసిన గౌరవవేతనం ఇవ్వలేదని గత నెలలోనే ప్రభుత్వం నిధులు విడుదల చేసినట్లు సర్క్యులర్ జారీచేసిన ఇంతవరకు వారికి డబ్బులు అందలేదని అసహనం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి వారి వేతనాలు చెల్లించాలని కోరారు.ఈ సమావేశంలో లక్ష్మీ ప్రసాద్,అజయ్ సింగ్,హారిక,రేణుక, బుచ్చయ్య, రాజేశ్వరి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలకు నీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలి



ఇనుగుర్తి, మార్చి 11, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల పరిధిలో గల వివిధ పంట క్షేత్రాలను మంగళవారం మండల ఇంచార్జ్ తహసీల్దార్ దామోదర్ మరియు మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ వారి సిబ్బందితో కలిసి సందర్శించడం జరిగింది.గత నెల రోజులుగా పెరుగుతున్నటువంటి ఉష్ణోగ్రతల ప్రభావంతో భూమి లోపల నీటిమట్టం తగ్గడంతో పాటుగా పంటలకు సరైన సమయంలో నీరు అందక కొంతమంది రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని గమనించారు.ఈ సందర్భంగా నీరు అందక ఎండిపోతున్న పంట పొలాల రైతులకు తగు సూచనలు చేశారు.యాసింగి పంటలు చివరి దశలో ఉన్నందున సమీపంలోని నీటి వనరులను ఉపయోగించుకోవాలని నీటి ఇబ్బంది అధికంగా ఉన్న యెడల యూరియాను ఒక శాతం అనగా లీటర్ నీటికి 10 గ్రాముల యూరియాను కలిపి పంటపై పిచికారి చేయాలి అలాగే పొటాషియం నైట్రేట్ లీటర్ నీటికి ఐదు గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలి అని అన్నారు.మొక్కజొన్న కోత దశలో ఉన్నందున నీటి వసతులను మళ్లించుకుని వరి పొట్ట కొచ్చిన రైతులు చుట్టుపక్కల ఉన్న నీటి వనరులను పైపుల ద్వారా నీరు వృథా కాకుండా మడి మడికి ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు, వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ పాల్గొన్నారు.

# ఎండలు పెరుగుతున్నాయి

# జర జాగ్రత్త- వైద్యాధికారి డాక్టర్ రవి

### - వైద్యాధికారి డాక్టర్ రవి



మరిపెడ,మార్చి 11,మేజర్ న్యూస్(సూర్య):వడ దెబ్బ లక్షణాలు,ప్రథమ చికిత్స పై అవగాహనా గురించి మరిపెడ వైద్య అధికారి డాక్టర్ రవి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త ల పై పలు సూచనలు తెలియజేసారు.ఎండలు తీవ్రముగా ఉన్నప్పుడు మనిషి శరీరములో ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్ర మండల నాడి వ్యవస్థ దెబ్బ తినడం వలన వడదెబ్బ వస్తుంది.శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది. వడదెబ్బ తగిలిన వారిలో 40% మరణాలు సంభవిస్తాయి.ఇది చాల ప్రమాదకరమైనది.వేసవి కాలములో సాధారణ%శీ%గా అపాయానికి గురి చేసేది వడదెబ్బ దానినే సన్ స్ట్రోక్ లేదా హీట్ స్ట్రోక్ అంటారు. తీవ్ర స్థాయిలో వడదెబ్బ తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదము కూడా ఉంది. కనుక వడ దెబ్బ తగిలిన వ్యక్తికి తక్షణమే వైద్య సహాయం అందించాలి.ముఖ్యలక్షణాలు తలనొప్పి,తలతిరగడము,నాలిక ఎండి పోవడము,పిడచ కట్టుకుపోవడము,చెమట పట్టుకుండుట,ఎండి పోయిన చర్మముతో ఎక్కువ జ్వరం కలిగి ఉండడం,మగత కలవరింతలు,ఫిట్స్,పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.ముఖ్య కారణాలు శరీరంలో ఎక్కువ వేడి ఉత్పతి కావడం,శరీరం ఎక్కువ ఉష్ణాన్ని కోల్పోవడము.వడ దెబ్బ తగలాగానే చేయవలసిన పనులు వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి,అతని శరీరం పై వుండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగడము కానీ,చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవడము చేయాలి,ఐస్ ముక్కలను గుడ్డతో ఉంచి శరీరాన్నితుడిచి, చల్లని గాలి తగిలేలా చూడాలి,రోగస్తులకు చల్లని నీరు లేదా ఉప్పు మరియు ఇతర లవణాలు కలిపిన నీటిని త్రాగించాలి. ఓ.ఆర్. యస్ %-% ద్రావకాన్ని త్రాగించాలి.అయితే ఇవన్ని భాదితునికి డాక్టరుకి చూపించే లోగా చేయవలసిన చర్యలు.స్పృహ కోల్పోతే మాత్రము సమయం వృధా చేయకుండా వైద్య సహాయం అందే ఏర్పాటు చేయాలి.ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలు.50 సంవత్సరముల వయస్సుపై బడినవారు తమ ప్రయాణాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ వెంట తీసుకొనివెళ్ళాలి.వేడిమి ఎక్కువగా ఉన్నచోట ఎక్కువ శ్రమతో కూడిన పనిచేయడం ఉదాహరణ కు హొటల్స్ వంటగదుల్లో పనిచేసేవారు, కార్మికులు,రైతులు, నిర్మాణపనులు,ఇటుక బట్టీలలో పనిచేయువారు, రక్షకభటులు,రోడ్డుప్రక్కన వ్యాపారం చేయు చిరువ్యాపారులు మరియు ఎండలో ప్రయాణం చేసేవారు.గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు, అప్పుడే పుట్టిన పిల్లలు, పసిపిల్లలు.ముఖ్యంగా రేకుల షెడ్డులో నివసించేవారు అధిక జాగ్రతలు తీసుకోవాలి.అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉదా: గుండెజబ్బులు,అధిక రక్తపోటు, మధుమేహము కలవారు.వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలుసాధ్యమైనంత వరకు మిట్ట మధ్యాహ్నం ఎండలో 12 గ%శీ%.నుండి 4 గం.వరకు తిరగకుండా జాగ్రత్త వహించాలి.తప్పని సరిగా బయటకువెళ్ళ వలసిన పరిస్థితులలో ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఉప్పు కలిపిన పళ్ళ రసాలు త్రాగి బయలుదేరాలి.వేసవి కాలములో తెల్లని దుస్తులు ధరించాలి,నల్లని వస్త్రాలు ధరించకూడదు.ఆల్కాహాల్ సేవించడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి ఎక్కువ చెమట వచ్చేలా చేస్తాయి.విషమ పరిస్థితి కి దోహదం చేస్తుంది.కనుక ఆల్కహాల్ సేవించరాదు.ఇంటి గదులు ఉష్ణోగ్రతను తగ్గించడానికి కిటికీలకు తలుపులకు తెరలను వాడి వేడిని తగ్గించవచ్చును.ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు వాడాలి.వేడిగా ఉన్నపుడు ఎండలో గొడుగు లేకుండా తిరుగరాదు.తప్పనిసరి పరిస్థతలలోమండుటెండలో బయటికి వెళ్ళాలంటే మంచి నీటి బాటిల్ ని వెంట తీసుకోని వెళ్ళాలి.వేసవికాలంలో బయటకు వెళ్ళే అవసరం ఉంటే ఉదయం,సాయంత్రం సమయాలలో వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి.తలకు తెల్లని టోపీ లేక రుమాలు లేకుండా ఎండలో తిరుగరాదు.వడదెబ్బకు గురి అయిన వారు కోలుకుంటున్న లక్షణాలు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని హాస్పిటల్ చేర్చటంలో ఏ మాత్రం ఆలస్యం చేయరాదని డాక్టర్ రవి తెలిపారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం



### - శాస్త్రీయ పద్ధతిలో ట్యాక్స్ వసూలు చేయాలి
### - పాత పద్ధతి విధానాన్ని అమలు చేయాలి
### - కొత్త విధానానికి వ్యతిరేకం
### - అందరికీ ఒకే విధంగా టాక్స్ అమలు చేయాలి

మరిపెడ,మార్చి 11,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని మరిపెడ వ్యాపారస్తులు అన్నారు. మంగళవారం వాసవి క్లబ్ భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టాక్స్ యాక్షన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇంటి పన్ను శాస్త్రీయ పద్ధతిగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మున్సిపాలిటీలో ఒక విధంగా పన్ను వసూలు ఉంటే మరిపెడ మండలంలో మరో విధంగా ఉందన్నారు అందరికీ సమానంగా పన్నులు ఉండాలని మండలంలో కొందరికి మాత్రమే టాక్స్ పెంచుతున్నారని ఆరోపించారు.ఇట్టి విషయాన్ని గతంలో కూడా కమిషనర్ కి విన్నపించామని అందరికీ సమానత్వం టాక్స్ ఉండే విధంగా చూడాలన్నారు. మహబూబాబాద్ జిల్లా లో ఓ విధంగా ఉంటే మరిపెడ మున్సిపాలిటీలో మరో విధంగా టాక్సీలు వసూలు చేస్తున్నారని అని అన్నారు. కొన్ని వ్యాపారస్తులలో అసోసియేషన్స్ ఏర్పాటు చేసుకున్నారని ఎలాంటి సందేహాలు ఉన్న అసోసియేషన్స్ అధ్యక్షులతో ఏర్పాటుచేసి అధికారులు చెప్తే దానికి కట్టుబడి ఉంటామని అన్నారు.చట్టాలు అందరికీ సమానంగా ఉండే విధంగా చూడాలని టాక్స్ రూపంలో కొంతమందిని టార్గెట్ చేసుకొని వ్యాపారం చేసే సమయాలలో ఇబ్బందులు కలగ చేస్తున్నారన్నారు.మరిపెడ మున్సిపాలిటీలో 100 షాపులు ఉండగా కేవలం 20 షాపులను మాత్రమే ట్యాక్స్ పెంచి కట్టమనడం దాన్ని చాలా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ విధానాన్ని మార్చాలని జిల్లా కలెక్టర్లకు,కమిషనర్లకు చాలాసార్లు విన్నవించుకున్నామన్నారు.2022 మున్సిపాలిటీ పన్నులు విధించి వసూలు చేస్తున్నారని అన్నారు.కానీ కమర్షియల్ ట్యాక్సీ పేరుతో ఓ పద్దతి లేకుండా కొందరికి తక్కువ,మరికొందరికి పది రేట్లు ఎక్కువ ట్యాక్సీ విధించి అధికారులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మహబూబాబాద్ జిల్లాలో తొర్రూర్,డోర్నకల్, మహబూబాబాద్ మున్సిపాలిటీలు ఉన్నప్పటికీ మరిపెడ మున్సిపాలిటీలోనే అత్యధిక శాతం కమర్షియల్ ట్యాక్సీలు విధించి వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టాక్స్ బాధ్యులు,పలు షాప్ యజమానులు పాల్గొన్నారు

## రామ్ రాజయ్య సంస్కరణ సభలో జిల్లా కార్మికులు



వరంగల్ ప్రతినిధి మార్చి11 మేజర్ న్యూస్(సూర్య)భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రామ్ రాజయ్య సంస్కరణ సభలో వరంగల్ జిల్లా బిఎన్అర్ కెవిస్ నాయకులు పాల్గొని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆధ్వర్యంలో రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మంగళవారం సోయాబ్ హల్ , సుందరయ్య విజ్ఞాన కేంద్రం భాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో జరిగిన బిఎన్ఆర్ కెవిస్ రాష్ట్ర నాయకులు రామ్ రాజయ్య సంస్కరణ సభకు రాష్ట్ర నాయకులు తాటికొండ మధు,రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇన్చార్జి వేములకొండ సంపత్,జిల్లా అధ్యక్షుడు చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారి పోరాట పటిమ ఆనవాళ్లను గుర్తు చేశారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం.. పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి..





పరకాల రూరల్ మార్చి 11 మేజర్ న్యూస్ సూర్య:పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చోరవతో పరకాల పట్టణంలో ఇంటీగ్రేడేడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు రెండు వందల కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి లకు పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామ రైతుల నందు కాంగ్రెస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి హాజరై వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కోరుకున్న ప్రజా పాలన రాజ్యం కొనసాగుతున్నదని పేద ప్రజలకు అవసరం ఉండే సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఏకైక లక్ష్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ దాసరి బిక్షపతి మరియు కామారెడ్డిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు పెండల చంద్రమౌళి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘు వీరా

### సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి నిధులు మింగిన మరియు వారి అనుచరులు - గూగులోత్ పార్వతీ రమేష్ నాయక్

దంతాలపల్లి మర్చి 11,(సూర్య న్యూస్)ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు నిర్వహించే సమీక్ష సమావేశాలలో ప్రభుత్వ అధికారులు పాల్గొనడం ఆనవాయితీ కానీ డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ మండలంలో దీనికి విరుద్ధంగా ఒక జాతీయస్థాయి పార్టీ నాయకుడు మండల అధ్యక్షులు హెూదాలో పెండ్లి రఘు వీరా రెడ్డి మరిపెడ మండలం ఉన్న ప్రభుత్వ అధికారులను పిలిపించుకొని సమీక్ష చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అని ధ్వజమెత్తిన డోర్నకల్ నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ పార్వతీ రమేష్ నాయక్రాష్ట్రవ్యాప్తంగా సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించుటకు రెండు కోట్ల నిధులు మంజూరు కాగా జనాభా తమాషా ప్రకారం డోర్నకల్ నియోజకవర్గానికి దరిదాపు పది లక్షల రూపాయలు కేటాయించడం జరిగినది. ఈ పది లక్షల రూపాయల లో ఏడు మండలాలకు జనాభా ధామాషా ప్రకారం వెళ్లాల్సిన నిధులు సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమం చేయడానికి ఉపయోగించాలి కానీ పక్క నియోజక వర్గాల నుండి తెచ్చుకున్న స్థానికేతర నాయకులు ఎమ్మెల్యే గారు డోర్నకల్ నియోజకవర్గం లో ఉత్సవ కమిటీ చైర్మన్గా తన యొక్క బాధ్యతను నిర్వర్తించకుండా నియోజకవర్గంలో పలు మండలాలలో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించకుండా జాతి గురువును అవమానించినందుకు బేషరతుగా రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ డిమాండ్ చేశారు. గత సంవత్సరం కూడా నిధులను యదేచ్ఛగా ఖర్చు చేసి సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని తూతూ మంత్రంగా చేసి ఆ నిధులను వారి యొక్క అనుచరులు కాజేశారని నియోజకవర్గంలో పలువురు మాట్లాడుకుంటున్న విషయం ఇదివరకు అందరికీ తెలిసినదే. డోర్నకల్ నియోజకవర్గం లో ఇప్పటివరకు నియోజకవర్గ స్థాయిలో ఒక బంజారా భవన్ లేకపోవడం సోచనీయం అలాగే ఇతర కులాలకు సంబంధించినట్టుగా సంక్షేమ భవనాలు కూడా మండలాల స్థాయిలలో డోర్నకల్ నియోజకవర్గంలో లేకపోవడం రామచంద్రు నాయక్ యొక్క విఫలతకు నాంది అని పార్వతీ రమేష్ ధ్వజమెత్తారు గత 30 సంవత్సరాలుగా డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్లు వెలమలు తమ యొక్క ప్రతినిధులను ఎమ్మెల్యేలుగా నిలబెట్టి వారిని ఉత్సవ విగ్రహాలు చేసి కాంట్రాక్టులు వివిధ రకాల దందాలు చేసుకోవడం ఆనవాయితీగా వస్తా ఉంది దానికి కొనసాగింపుగా డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే రామచంద్రనాయక్ మరియు వారి అనుచరులు ఈ మధ్యలో అనేపురం రెవిన్యూ గ్రామ పరిధిలో స్టేజి తండాలో 400 బస్తాల నల్లబెల్లమును పట్టుకున్న పోలీసు వ్యవస్థ రాత్రికి రాత్రి ఎవరిపైన ఎఫ్ఐఆర్ లేకుండా అంత పెద్ద లోడును విడిచిపెట్టడం శోచనీయం ఈ యొక్క లోడు సంబంధిత కాంగ్రెస్ పార్టీ నాయకుల అండదండలతో జరుగుతున్న బెల్లం దందాకు నిదర్శనం.పోలీసు మరియు ఎక్సైజ్ శాఖ వారు చిన్నచిన్న ఇంటి అవసరాలకు కాచుకునే సాంప్రదాయ సారాయి ని పట్టుకొని, అలాగే ఇంటి అవసరాల కోసం ఇంట్లో పరిమితికి



లోబడి పెట్టుకునే సారాయిని పట్టుకొని హింసిస్తున్నారు

ఇది అలా ఉంటే ఈ యొక్క సిండికేట్ల యొక్క బెల్లాన్ని సరఫరా చేసే నాయకులను వదిలివేసి అలాగే ఈ సిండికేట్ వ్యవస్థను వదిలివేసి కేవలం సామాన్య ప్రజల పైన పిడి ఆక్ట్ లు సామాన్య ప్రజల పైన వారి యొక్క జులుమును చూపిస్తా ఉన్నారు అని ధ్వజమెత్తారు అలాగే పార్టీ నాయకులు పార్టీలో ఉన్న చోటామోటా లీడర్లు ఇందిరమ్మ ఇండ్లలో తమ యొక్క జోక్యాన్ని ఆపాలని హెచ్చరించారు, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పంచాయతీ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీని పకడ్బందీగా అమలు చేయాలని ఆ కమిటీలు సిఫార్సు చేసిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకూడదని కేవలం అర్హులకు మాత్రమే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే ప్రతి నాయకుడికి స్లాబ్ లతో కూడిన ఇండ్లు ఉన్నాయని అటువంటి వారికి ఇస్తే తప్పకుండా వాటిని అడ్డుకుంటామని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పార్వతీ రమేష్ నాయక్ హెచ్చరించారుఇప్పటికైనా రాష్ట్ర గిరిజన శాఖ సెక్రెటరీ గారు శరత్ నాయక్ కల్పించుకొని మహబూబాబాద్ లో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి నిధులను కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇకపై ఉత్సవ కమిటీలను సిఫారసులకు లోబడి ఏర్పాటు చేయాలని డోర్నకల్ నియోజకవర్గంలో మండల స్థాయిలలో ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయాలని అందులో భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులు మరియు కుల సంఘాల నాయకులను ఈ యొక్క కమిటీలలో చోటు కల్పించాలని పార్వతీ రమేష్ నాయక్ డిమాండ్ చేశారుఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 న ఉన్నందున జయంతి వర్ధంతి ఉత్సవ కమిటీని డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని అలాగే సద్గురు సేవాలాల్ మహారాజ్ ,ఠాను నాయక్, రామారావు మహారాజ్ జయంతి వర్ధంతుల ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయాలని, అలాగే మహాత్మా జ్యోతిబా పూలే జయంతి 11 ఏప్రిల్ న ఉన్నందున జ్యోతి బా పూలే, సావిత్రి బాయి పూలే జయంతి వర్ధంతి ఉత్సవ కమిటీ లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు

# కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ సలహా మండలి సమావేశం







వరంగల్ ప్రతినిధి మార్చి11 మేజర్ న్యూస్ (సూర్య)వ్యవసాయం తో ఇతర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించాలని పీవీ నర్సింహా రావు తెలంగాణ రాష్ట్ర పశు వైద్య విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ జ్ఞాన ప్రకాశ్ ఉద్బోధించారు. మామునూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాజన్న ఆధ్వర్యంలో మంగళ వారం శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీవీ వెటర్నరీ యూనివర్సిటీ ఉపకులపతి డా. జ్ఞాన ప్రకాశ్ కృషి విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ సలహా మండలి,విస్తరణ అధికారి డాక్టర్ కిషన్ కుమార్, హైదరాబాద్ అటారి ప్రతినిధి డాక్టర్ ఎ ఆర్.రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు మేకలను, దీపపు ఎరాలు,పవర్ వీడర్స్ మరియు కోనో వీడర్లు పంపిణీ చేయడం జరిగింది.రైతులు సాగు చేసే వ్యవసాయ పంటలతో ఇతర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించి ఆర్థిక లాబాలు వచ్చేలా చూడాలని అధికారులను కోరారు.పాల ఉత్పత్తికి పాడి గేదెలు,ఆవుల మేతకు వేసవి కాలంలో పాతర వడ్డీ తయారు విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఎ డి ఆర్ డా. ఉమరెడ్డి,ఏరువాక కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్ కుమార్, మామునూరు ప్రాంతీయ పశు శిక్షణా కేంద్రం అధికారి డాక్టర్ బాలాజీ, లీడ్ బ్యాంకు మేనేజర్ హవేలి రాజు, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, జిల్లా ఉద్యానశాఖ అధికారిని డా. సంగీత లక్ష్మీ, ప్రాంతీయ పశు పరిశోధన స్థానం డా అమ్రేశ్వరి, నాబార్డ్ ఎ.జీ.ఇమ్ చంద్ర శేఖర్,కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్లు.అరుణ్ జ్యోతి, సౌమ్య,రాజు, సాయికిరణ్, గణేష్,హర్ష రెడ్డి, సాయిచంద్,సుస్రృత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలి





కమలాపూర్ మార్చ్ 11 మేజర్ న్యూస్ సూర్య :- అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని అవసరమైతే దాని కోసం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకు వస్తామని మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం కమలాపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ముత్యాల రమేష్ మాదిగ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరసన దీక్షలను అంకిల్ల రాజు మాదిగ ప్రారంభించారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అమలు చేసే వరకు అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి మాదిగల సహనాన్ని పరీక్షించొద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు చిలువేరు సంపత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఇసంపల్లి రమేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి రాజు కుమార్ మాదిగ,వి.హెచ్.పి.స్ మండల నాయకులు జనార్ధన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు ఐలయ్య మాదిగ,శంకర్ మాదిగ,వక్కల రమేష్ మాదిగ,రాజమల్లు మాదిగ,స్వామి మాదిగ,కుమార్ మాదిగ,నరేష్ మాదిగ,వీరేశం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ లో ముస్లింలకు పండ్లు పంపిణీ



ఇనుగుర్తి, మార్చి 11, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని మస్జిద్ ఏ అక్సా లో కూటికంటి మధు తన కుమారుడు కూటికంటి దర్శన్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ లో పండ్లు మరియు ఎండు ఖర్జూరను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ సాబ్ అబ్దుల్ రెహమాన్,ముస్లిం మత పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయాలు తగ్గించడానికి ఎమర్జెన్సీ రీస్టోర్ టీంల ఏర్పాటు







మరిపెడ,మార్చి 11,మేజర్ న్యూస్(సూర్య):వడ దెబ్బ లక్షణాలు,ప్రథమ చికిత్స పై అవగాహనా గురించి మరిపెడ వైద్య అధికారి డాక్టర్ రవి ప్రజలు తీసుకో వలసిన జాగ్రత్త ల పై పలు సూచనలు తెలియజేసారు.ఎండలు తీవ్రముగా ఉన్నప్పుడు మనిషి శరీరములో ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్ర మండల నాడి వ్యవస్థ దెబ్బ తినడం వలన వడదెబ్బ వస్తుంది.శరీర ఉష్ణోగ్రత పెరిగి మెదడు మీద ప్రభావం చూపుతుంది. వడదెబ్బ తగిలిన వారిలో 40% మరణాలు సంభవిస్తాయి.ఇది చాల ప్రమాదకరమైనది.వేసవి కాలములో సాధారణ%శీ%గా అపాయానికి గురి చేసేది వడదెబ్బ దానినే సన్ స్ట్రోక్ లేదా హీట్ స్ట్రోక్ అంటారు. తీవ్ర స్థాయిలో వడదెబ్బ తగిలితే ప్రాణాలు పోయే ప్రమాదము కూడా ఉంది. కనుక వడ దెబ్బ తగిలిన వ్యక్తికి తక్షణమే వైద్య సహాయం అందించాలి.ముఖ్యలక్షణాలు తలనొప్పి,తలతిరగడము,నాలిక ఎండి పోవడము,పిడచ కట్టుకుపోవడము,చెమట పట్టుకుండుట,ఎండి పోయిన చర్మముతో ఎక్కువ జ్వరం కలిగి ఉండడం,మగత కలవరింతలు,ఫిట్స్,పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితి.ముఖ్య కారణాలు శరీరంలో ఎక్కువ వేడి ఉత్పతి కావడం,శరీరం ఎక్కువ ఉష్ణాన్ని కోల్పోవడము.వడ దెబ్బ తగలాగానే చేయవలసిన పనులు వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి,అతని శరీరం పై వుండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగడము కానీ,చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవడము చేయాలి,ఐస్ ముక్కలను గుడ్డతో ఉంచి శరీరాన్నితుడిచి, చల్లని గాలి తగిలేలా చూడాలి,రోగస్తులకు చల్లని నీరు లేదా ఉప్పు మరియు ఇతర లవణాలు కలిపిన నీటిని త్రాగించాలి. ఓ.ఆర్. యస్ %-% ద్రావకాన్ని త్రాగించాలి.అయితే ఇవన్ని భాదితునికి డాక్టరుకి చూపించే లోగా చేయవలసిన చర్యలు.స్పృహ కోల్పోతే మాత్రము సమయం వృధా చేయకుండా వైద్య సహాయం అందే ఏర్పాటు చేయాలి.ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలు.50 సంవత్సరముల వయస్సుపై బడినవారు తమ ప్రయాణాలలో ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ వెంట తీసుకొనివెళ్ళాలి.వేడిమి ఎక్కువగా ఉన్నచోట ఎక్కువ శ్రమతో కూడిన పనిచేయడం ఉదాహరణ కు హొటల్స్ వంటగదుల్లో పనిచేసేవారు, కార్మికులు,రైతులు, నిర్మాణపనులు,ఇటుక బట్టీలలో పనిచేయువారు, రక్షకభటులు,రోడ్డుప్రక్కన వ్యాపారం చేయు చిరువ్యాపారులు మరియు ఎండలో ప్రయాణం చేసేవారు.గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులు, అప్పుడే పుట్టిన పిల్లలు, పసిపిల్లలు.ముఖ్యంగా రేకుల షెడ్డులో నివసించేవారు అధిక జాగ్రతలు తీసుకోవాలి.అనారోగ్యంతో బాధపడుతున్నవారు ఉదా: గుండెజబ్బులు,అధిక రక్తపోటు, మధుమేహము కలవారు.వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలుసాధ్యమైనంత వరకు మిట్ట మధ్యాహ్నం ఎండలో 12 గ%శీ%.నుండి 4 గం.వరకు తిరగకుండా జాగ్రత్త వహించాలి.తప్పని సరిగా బయటకువెళ్ళ వలసిన పరిస్థితులలో ఉప్పు కలిపిన మజ్జిగ లేదా ఉప్పు కలిపిన పళ్ళ రసాలు త్రాగి బయలుదేరాలి.వేసవి కాలములో తెల్లని దుస్తులు ధరించాలి,నల్లని వస్త్రాలు ధరించకూడదు.ఆల్కాహాల్ సేవించడం వల్ల రక్తనాళాలు వ్యాకోచించి ఎక్కువ చెమట వచ్చేలా చేస్తాయి.విషమ పరిస్థితి కి దోహదం చేస్తుంది.కనుక ఆల్కహాల్ సేవించరాదు.ఇంటి గదులు ఉష్ణోగ్రతను తగ్గించడానికి కిటికీలకు తలుపులకు తెరలను వాడి వేడిని తగ్గించవచ్చును.ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు వాడాలి.వేడిగా ఉన్నపుడు ఎండలో గొడుగు లేకుండా తిరుగరాదు.తప్పనిసరి పరిస్థతలలోమండుటెండలో బయటికి వెళ్ళాలంటే మంచి నీటి బాటిల్ ని వెంట తీసుకోని వెళ్ళాలి.వేసవికాలంలో బయటకు వెళ్ళే అవసరం ఉంటే ఉదయం,సాయంత్రం సమయాలలో వెళ్ళేలా ఏర్పాటు చేసుకోవాలి.తలకు తెల్లని టోపీ లేక రుమాలు లేకుండా ఎండలో తిరుగరాదు.వడదెబ్బకు గురి అయిన వారు కోలుకుంటున్న లక్షణాలు లేనిచో శీతల వాతావరణంలో దగ్గరలోని హాస్పిటల్ చేర్చటంలో ఏ మాత్రం ఆలస్యం చేయరాదని డాక్టర్ రవి తెలిపారు.

# పదవతరగతి పరీక్షలకు సర్వం సిద్ధమైన పరీక్ష కేంద్రాలు



### మండల విద్యాశాఖఅధికారి రాందాస్

### పరీక్షా కేంద్రాలను పరిశీలించినఎంఈఓ రాందాస్

నెల్లికుదురుమార్చి 11 మేజర్ న్యూస్(సూర్య) పదవ తరగతి వార్షిక పరీక్షలకు పరీక్షా కేంద్రాలు సర్వం సిద్ధమైఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాసు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోనిపదవ తరగతి పరీక్షా కేంద్రాల అయినటువంటిప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఆదర్శ పాఠశాలలోవిద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలను మండల విద్యాశాఖ అధికారి రామదాసు పర్యవేక్షించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోనిమొత్తం తొమ్మిది ఉన్నత పాఠశాలలనుండి 358 మంది విద్యార్థులుపరీక్షలు రాయనున్నట్లుతెలిపారు.విద్యార్థులు పరీక్షా సమయంలో ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండాతగు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జీవన్ కుమార్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం..!

### - ప్రణయ్ కుటుంబానికి రక్షణ కల్పించాలి

### - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి



మరిపెడ,మార్చి 11,మేజర్ న్యూస్(సూర్య):2018 సం.లో కోటి రూపాయలు సుపారీ ఇచ్చి మారుతిరావు అత్యంత కిరాతకంగా ప్రణయ్ ను హత్యగావించాడు. పెరుమాళ్ళ ప్రణయ్ హత్య కేసులో నల్గొండ జిల్లా కోర్టు ఒకరికి ఉరిశిక్ష మరో ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం స్వాగతించిందనిఈ తీర్పుతో కుల దురహంకారులకు కనువిప్పు కలగాలని న్యాయం గెలిచిందని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డెల రామ్మూర్తి అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో జరిగిన కెవిపిఎస్ జిల్లా కమిటీ సమావేశంలో రామ్మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి చీపిరి యాకయ్య అధ్యక్షత వహించగా,దొడ్డెల రామ్మూర్తి మాట్లాడుతూ నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పు సందర్భంగా ఆయన నల్గొండ లో జరిగిన సంఘటనపై ఆయన స్పందించారు.ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ 2018లో వైశ్య కులానికి సంబంధించిన అమృతను కులాంతర వివాహం చేసుకున్నాడనే పేరిట పెరుమాళ్ళ ప్రణయ్ అనే దళిత యువకుడిని అత్యంత కిరాతకంగా కోటి రూపాయలు ఇచ్చి హత్యగావింపజేసిన మారుతి రావు 2020లో ఆత్మహత్య చేసుకున్నాడని మిగిలిన ఏడుగురు నిందితులలో ఏ2 శర్మకు ఉరిశిక్షతోపాటు మరో ఆరుగురికి జీవిత ఖైదు విధించి ఇచ్చిన తీర్పును కేవీపీస్ సంపూర్ణంగా స్వాగతిస్తుందన్నారు.ఈ తీర్పు తర్వాత ప్రణయ్ కుటుంబానికి అమృత బాలస్వామికి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు రాష్ట్రంలో 128 కుల దృహంకార హత్యలు జరిగాయన్నారు నల్గొండ జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పు మిగిలిన చోట జరిగిన కుల దురహంకారులకు కనువిప్పు కలగాలన్నారు కుల దురహంకారులను పౌర సమాజం ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు నాడు మారుతిరావుకు మద్దతుగా అంతకులకు అండగా నల్గొండలో ప్రదర్శన చేసిన మతోన్మాదుల వైఖరి ని ఖండించాలన్నారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా చూడాలని ఆయన కోరారు ఈ తీర్పు వెలువడిన తర్వాత నిందితుల తరపున ఉన్న బంధువులు గాని కిరాయి హంతకులు గాని ప్రణయ్ కుటుంబానికి ప్రాణ నష్టం తలపెట్టే ప్రమాదం ఉందన్నారు జిల్లా పోలీసులు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ పోరాటంలో మొదటి నుంచి కులవక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆనాడు ప్రణయ్ డెడ్ బాడీతో సుమారు 24 గంటలపాటు పోరాటంలో ప్రముఖంగా నిలబడిందన్నారు.అమృత కు అండగాఢిల్లీ నుంచి పార్లమెంటు సభ్యులను రప్పించిందన్నారు. తమిళనాడులో కుల దురహంకార హత్యకు గురైన ఆ పోరాటంలో గెలిచిన కౌసల్య ను అమృతకు భరోసాను ఇప్పించడం జరిగిందన్నారు.ఈ పోరాటంలో న్యాయం వైపు బాధితుల తరపున నిలబడ్డ న్యాయవాదులకు పోలీసులకు మీడియాకు, కేవీపీఎస్ తో పాటు పోరాటంలో నిలబడ్డ సామాజిక సంఘాలకు కెవిపిఎస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు జిన్నా లచ్చన్న,చీపిరి యాకయ్య, నిడుగొండ చంటి, సిరిగిరి శ్యామసుందర్,శేషం ప్రశాంత్,సోమవారపు ఎల్లయ్య, పులి వెంకటేశ్వర్లు, మందుల మహేందర్,గట్టిగా వెంకట రాములు,బాణాల ఎల్లయ్య,వెంకటేష్, పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేకత ను ఎదుర్కొంటున్న ప్రభుత్వాలు



- జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో....

- సిపిఐ (ఎం)

కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య.

మరిపెడ,మార్చి 11,మేజర్ న్యూస్(సూర్య):కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న ఇంకా ప్రజలను మభ్యపెడుతూ మోసగిస్తున్నారని సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య అన్నారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో సిపిఐ (ఎం) జిల్లాస్థాయి విస్తృత సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తో కలిసి జి నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో దేశాన్ని పాలిస్తున్న బిజెపి ఆర్థిక విధానాలతో దేశం ఆర్థిక సంక్షేమంలోనెట్టివేయబడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.11 ఏళ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఒక్క ఉద్యోగం ఇచ్చిన దాఖలాలు లేవని ఆయన ఘాటుగా విమర్శించారు.2026 లో డెలిమెంటేషన్ చేపట్టి మళ్లీ దొడ్డిదారున అధికారంలోకి రావాలని ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో బిజెపి కుట్ర చేస్తుందన్నారు.దీంతో ఉత్తర భారత దేశంలో రాష్ట్రాలలో పార్లమెంటు స్థానాలను పెంచుకోవడానికి అవకాశం ఉందన్నారు.ఈ డిలిమినేషన్ వల్ల దక్షిణ భారతదేశానికి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని దీంతో దేశ ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు.దేశంలో ఆకలి దరిద్రం పేదరికన్ని పెంచి పోషిస్తూ అనేక పేద కుటుంబాలు ఆర్థిక దోపిడీతో బలైపోతున్నారని వాపోయారు.హైదరాబాద్ నగరంలో అనేక ముస్లిం కుటుంబాలు అర్థ ఆకలితో అలమటిస్తున్న బిజెపి పార్లమెంటు సభ్యులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.మతోన్మాదన్ని మూడో విశ్వాసాలను ప్రజలలోకి బలంగా తీసుకెళ్లి ప్రజల ఆలోచనలను బిజెపి దారిమళ్లిస్తున్న,కాంగ్రెస్ పార్టీ ఎదుర్కోలేక దిగజారి పోతుందని ఎద్దేవ చేశారు. దేశం మొత్తంలో మతోన్మాద ఫాసిస్టు విధానాలపై నికరంగా పోరాడుతున్నది కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు.ఆర్థిక విధానాలు బిజెపి,కాంగ్రెస్ ఒకే విధంగా ఉన్నాయన్నారు. ఆర్ గ్యారంటీలు 420 వాగ్దానాలు సంగతి ఏమిటని..? రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు.

బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి ఫామ్హౌస్ కే పరిమితం కాగా, అధికారంలో ఉన్నట్టుగానే కలగంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం నికరంగా ప్రజల పక్షాన నిలబడి కొట్లాడేది కమ్యూనిస్టులు మాత్రమేనని దీనిని గుర్తించనంత కాలం ప్రజలు పదేపదే మోసపోతారని ఆయన గుర్తు చేశారు.ప్రజలు సమస్యలతో సతమతం కాకుండా ప్రభుత్వాల విధానాలపై తిరుగుబాటు కు సిద్ధం కావాలని మీకు అండగా సిపిఐఎం ఉంటుందని పిలుపునిస్తూ భరోసా కల్పించారు.





రైతుల గోడు పట్టించుకోని ప్రభుత్వం..

- సిపిఐ (ఎం) జిల్లా

కార్యదర్శి సాధన శ్రీనివాస్

రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వకుండా ప్రభుత్వాలు మేన మీసాలులెక్కబెడుతున్నాయని రైతుల గోస పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని సిపిఐ(ఎం) మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు.మరిపెడ మండల కేంద్రంలో సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో పాల్గొని సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు పండించిన మిర్చి ధరకు సరైన మద్దతు ధర ప్రకటించకుండా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని ఆయన విమర్శించారు.గత సంవత్సరం కింటాకు 25000 పలుకగా అదే ఆశతో రైతులు మిర్చిని సాగు చేసుకుంటే ప్రభుత్వాలు మద్దతు ధర ప్రకటించకుండా ఉన్నదానిలు తగ్గించి రైతులను నట్టేట్ల ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల పాలవుతున్న ఈ ప్రభుత్వాలకు సీమ కుట్టినట్టు లేదని ఆయన విమర్శించారు.మిర్చి కింటాకు 25 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతేగాక భూగర్భ జలాలు అడుగంటిపోయి ఆకేరు మున్నేరు పాలేరు వాగులలో సుక్క నీరు లేక రైతులు హరిగోశపడుతున్నారని.గత వర్షాకాలంలో చెరువులు కుంటలకు గండ్లు పడి నీరంతా వెళ్ళిపోగా ప్రభుత్వం దానిని మరమ్మతులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడంతో ఇవాళ సాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నామని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎస్ ఆర్ ఎస్ పి జలాలను చివరి ఆయికట్టవరకు నీరు అందించి చెరువులు కుంటలను నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, శెట్టి వెంకన్న,సుర్వు సోమయ్య, గునుగంటిరాజన్న,అలవాల వీరయ్య,ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్,కుంట ఉపేందర్,గాడి పెల్లి ప్రమీల, కందనూరి కవిత,మరిపెడ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, కందాల రమేష్,కొండ ఉప్పులయ్య,బోడపట్ల రాజశేఖర్,తో పాటు జిల్లా నుండి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. మరిపెడ మండల కేంద్రంలోని మంగళవారం స్థానిక ఎస్ ఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నుండి రాజీవ్ గాంధీ సెంటర్, బస్టాండు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి ముందుకు సాగింది.మీ ప్రదర్శనకు సిపిఐ (ఎం) జిల్లా వివిధ మండలాల కమిటీ సభ్యులు,ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు భరోసా,మహిళలకు ఆత్మీయ భరోసా వెంటనే అందించాలి



సిపిఎం మండల కార్యదర్శి సైదులు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని హామీలపై నిరసన

వ్యక్తంచేసిన సిపిఎంనాయకులు......

నెల్లికుదురు మార్చి11మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వంఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలోరైతు భరోసా మహిళలకు ఆత్మీయ భరోసావెంటనే అంది ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శిఇసంపెల్లి సైదులు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోసిపిఎం మండల పార్టీ ఆధ్వర్యంలోఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని నిరసన కార్య క్రమాన్ని చేపట్టారు.అనంతరంమండల కార్యదర్శి సైదులు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మహిళలకు మహాలక్ష్మి పథకంలో2500,ఆత్మీయ భరోసా పథకంలో12000 ఇస్తామని చెప్పిఏడాది గడిచిపోయినఇంతవరకు అమలు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు.ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలువెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయకపోతేప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్,తోట నరసయ్య,బత్తిని వెంకన్న,భిక్షపతి,పుల్లయ్య,తోట శ్రీను,ఎల్లయ్య,యాకూబ్,తోట యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్'



భీమదేవరపల్లి, మార్చి 11(మేజర్ న్యూస్ సూర్య):కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' కార్యక్రమాన్ని భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు ఇందిరా ఠాగూర్ విద్యార్థినులకు హర్యానా రాష్ట్ర భాషను పరిచయం చేశారు. దీంతోపాటు అక్కడి భౌగోళిక పరిస్థితులు, పంటలు, చారిత్రక పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి, చిత్రలేఖనం తదితర వాటిని విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా భారతీయ సమాజంలోని వివిధ సంస్కృతుల ఐక్యతను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రదేశాల్లో నివసిస్తున్న భారతీయ ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గురించి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు బోధిస్తున్నట్లు తెలిపారు. నేటి నుంచి ప్రతిరోజు పాఠశాల ప్రార్థన సమయంలో విద్యార్థినులకు హర్యానా భాషకు సంబంధించిన పదాలను నేర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుకన్య, జ్యోతి, అగ్నిజ్యోతి, నాగలత, రాధిక, రామానుజస్వామి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకు ఉద్యోగుల భర్తీ నిలిపివేయాలి



ధర్మసాగర్ మార్చి 11 (మేజర్ న్యూస్)బీ ఎస్సీ వర్గీకరణ అమలయ్యే వరకు ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు.శాంతి సాగర్ డిమాండ్ చేశారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో గత మూడు రోజులుగా జరుగుతున్న నిరాహార దీక్షలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీరక్త నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్రత కల్పించకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ఫలితాలు విడుదల చేస్తూ ఎస్సీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని విమర్శించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పుడు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా తాను ఏ బి సి డి వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి ఆర్థిక తీసుకువచ్చి మాదిగ ఒక న్యాయం చేస్తామని చెప్పి నేడు అందుకు వ్యతిరేకంగా ఫలితాలు విడుదల చేయడం సూచనీయం అని అన్నారు. వర్గీకరణ అమలు చేయకుండానే గ్రూప్స్ ఫలితాలు హెచ్ డబ్ల్యు ఎక్సేషన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాలు విడుదల చేయడం వెనుక ముఖ్యమంత్రి మాదిగలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్, మాదాసి యాదగిరి, సారయ్య, మాచర్ల బాబు, చిలుక రాజు , భాస్కర్, శ్రవణ్ ,ప్రవీణ్, బిక్షపతి శౌరి, బాబు ,విజయ్ కుమార్ శ్రీదర్ ,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాతంపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



ధర్మసాగర్ మార్చి 11 (మేజర్ న్యూస్) విద్యార్థులే ఉపాధ్యాయులు, జిల్లా ఉన్నత విద్యాశాఖ అధికారులుగా పాల్గొని స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి ప్రభుత్వ పాఠశాలలో పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రధానోపాధ్యాయులుగా, డీఈవోగా వారి వారి విధులను నిర్వహించి ఉపాధ్యాయులను మెప్పించారు. పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారిగా అశ్విని రక్షిత హెడ్మాస్టర్ గా సంతోష్ , అనుపాల్, పాఠశాల పీడిగా ధనవంషి తదితరు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రామ్ధన్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా ప్రత్యేక ఆహ్వానితులుగా పెద్దలపెండ్యాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి రాజేంద్ర పాల్గొని విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. విద్యతోపాటు ఇతర కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థినిలు భవిష్యత్తులో ఎలాంటి కార్యక్రమాలైన విజయవంతం చేయగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులను ఎంఈఓ అభినందించారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయుల దినచర్యలు ఎలా ఉంటాయో క్లాసులో ఉపాధ్యాయులు ఏ విధంగా బోధిస్తారు విద్యార్థులు ఆయా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని వారి విధంగానే తోటి విద్యార్థులను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో తాటికాయల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి, జానకిపురం ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, కేశవ్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హిమబిందు, రామకృష్ణ ఇన్నారెడ్డి కిషన్, కేశవరెడ్డి, మాధవి, సంపత్ ,రనుప తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

### రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం - ఏఈ రాములు

కమలాపూర్ మార్చ్ 11 మేజర్ న్యూస్ సూర్య :- రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ కమలాపూర్ ఏఈ రాములు ఆధ్వర్యంలో మంగళవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో వంగిపోయిన స్తంభాలను సరిచేసి చెడిపోయిన కెపాసిటర్లు బిగించారు. వదులుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేశారు. అనంతరం వర్షాకాలంలో, ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు . ఈ సందర్భంగాఏఈ రాములు మాట్లాడుతూ విద్యుత్ రైతులు సమస్య వచ్చినప్పుడు సొంతంగా మరమ్మతులు చేయొద్దనీ సిబ్బందికి తప్పకుండా సమాచారం ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా చేసే క్రమంలో ఏమైనా సమస్యలు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ట్రాన్స్ఫార్మర్ చెడిపోయినా విద్యుత్ శాఖ వాహనంలోనే తీసుకెళ్లి మరమ్మతులు చేసి ఇస్తామని తెలిపారు. ప్రతి రైతు అధికారికంగా కనెక్షన్ తీసుకుని విద్యుత్ వినియోగించుకోవాలని సూచించారు. రైతులు పొలాల్లోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని తద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్హొలైన్మెన్ మహేందర్ రెడ్డి,శ్రీనివాస్, ఏఎల్ఎం లు, విద్యాసాగర్,మల్లం రాజు,రాంబాబు,వెంకటేష్, కుమార్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేయాలి







### ఎస్సీల వర్గీకరణ చట్టబద్ధత కల్పించకుండానే ఉద్యోగ నియామకాలకు ఎందుకంత తొందరా

శాయంపేట, మార్చి 11, మేజర్ న్యూస్ సూర్య : ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ 1,2,3 మరియు హెచ్ డబ్ల్యు ఓ, ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చేస్తామని టీజీఎస్ పిఎస్సి ప్రకటించడాన్ని నిరసిస్తు

మంగళవారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మామిడి భాస్కర్ మాదిగ ఎంఎస్పీ మండల అధ్యక్షుని ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే దీక్షలను ముఖ్య అతిథిగా అరికెళ్ల దేవయ్య ముక్కెర ముఖేష్ మాదిగ హాజరై ప్రారంభించారు.

అనంతరం అయన మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ పైన ప్రభుత్వం నియమించిన గౌరవ జస్టిస్ షమిమ్ అక్తర్ గారి నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేస్తూ మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 1 సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని అవసరమైతే ఇది వరకు ఇచ్చిన నియామకాల ఫలితాల్లో వర్గీకరణ అమలు చేస్తామని ప్రత్యేకమైన ఆర్డినెన్సు తీసుకు వచ్చి మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పి ఇప్పుడు వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1,2,3 మరియు హెచ్ డబ్ల్యుఓ ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చెయ్యటం మాదిగలను మోసం చెయ్యటమేనని తెలిపారు. కనుక ఉద్యోగ నియమాకాలు వర్గీకరణ అమలు చేశాకే చేపట్టాలని ముఖ్యమంత్రి కూడా ఆలోచించుకోవాలని ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని కోరారు వర్గీకరణ చేయకుండా నియామకాలు ప్రభుత్వ సిగ్గుచేటుగా భావిస్తున్నాం.ఈ దీక్షలో ఎంఎస్పి మండల అధ్యక్షులు మామిడి భాస్కర్ మాదిగ. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధికార ప్రతినిధి కోయడ విష్ణు మాదిగ,

కుమ్మరి రాజన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మామిడి చంద్రమౌళి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు గజ్జి సదయ్య మాదిగ,మామిడి తిరుపతి మాదిగ,ఎమ్మార్పీఎస్ కొప్పుల గ్రామ అధ్యక్షులు పోతుగంటి సాంబరాజు మాదిగ,పత్తిపాక గ్రామ అధ్యక్షులు మామిడి తిరుపతి, మండల నాయకులు పసుల ప్రవీణ్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మెస్ ఎఫ్ మండల నాయకులు మేకల శరత్ మాదిగ. కాసాని ఆశిష్ మాదిగ. వంశీ,నాగరాజ్, ప్రశాంత్,మనోహర్,కిట్టు,రాజు, వంశీ,మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షత పై అవగాహన కల్పించాలి.



-జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ.

కురవి మార్చి 11,మేజర్ న్యూస్ (సూర్య):లింగ వివక్షత పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.మంగళవారం కురవి మండలం బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం,బేటి బచావో బేటి పడావో గురించి జిల్లా మహిళా సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ సిబ్బందికి, పారామెడికల్ సిబ్బంది ఆశా కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం గురించి వివరించారు. సమాజంలో స్త్రీ పురుష లింగ నిష్పత్తి సమానంగా ఉండేలా అందరికి అవగాహన కల్పించాలనీ , ప్రతి స్త్రీ కీ గర్భధారణ సమయంలో గర్భిణీ స్త్రీ కి మరియు వారి కుటుంబ సభ్యులకు లింగ వివక్షత గురించి అవగాహన కల్పించాలని , సమాజంలో స్త్రీ పాత్ర వారి ప్రాముఖ్యత గురించి వివరించి ప్రతి ఆడ శిశువు తల్లి గర్భంలోనే మరణించకుండా జన్మించే విధంగా చూడాలని కోరారు. జనాభాలో స్త్రీ పురుష నిష్పత్తి తేడాల వలన సమాజ అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన అన్నారు. సమాజం లో కుటుంబ వ్యవస్థ అనేది దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఆడపిల్లల పట్ల వివక్ష తగదని హితువు పలికారు. నిరంతరం గర్భిణీ స్త్రీల మీద దృష్టి పెట్టి వారిని అబార్షన్ కొరకు ప్రోత్సహించే వారిని , స్కానింగ్ సెంటర్స్ మీద నిఘా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ మహేశ్వరి, బలపాల వైద్యాధికారి డాక్టర్ స్రవంతి లు సంయుక్తం గా మాట్లాడుతూ ఆడపిల్లలు సమాజానికి భారం కాదని వాళ్ళకి ప్రభుత్వాలు విద్యా ఉపాధి రంగాలలో ఉన్నత అవకాశాలు కల్పిస్తున్నాయనిఅన్నారు. వారి రక్షణ కొరకు ప్రత్యేక చట్టాలు రూపుదిద్దుకున్నాయని అన్నారు. ఎవరైనా అబార్షన్లకు ప్రోత్సహించినట్లయితే వారికి ఐదు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష జరిమాన విధించబడుతుందని అన్నారు. ఆడపిల్లల రక్షణ కొరకు వారి శ్రేయస్సు కై సమిష్టిగా సమన్వయంతో పనిచేయాలని కోరారు . గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంలోని సభ్యులందరూ వారి వారి ప్రాంతాలలో అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ యశస్విని , జిల్లా మహిళా సాధికారత కేంద్రం జనరల్ స్పెషలిస్ట్ అరుణ , ఫైనాన్షియల్ లిట్రసి సంధ్యారాణి , బలపాల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ భద్రమ్మ, పబ్లిక్ కి హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ శోభ, హెల్త్ సూపర్వైజర్ ఏసుమణి పారామెడికల్ సిబ్బంది ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్









**పేద ప్రజలకు అండగా కాంగ్రెస్**

**ఎకళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ.**

**నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ఎప్పుడు అండగా ఉంటుంది.**

**-కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు**

**అంచలంచెలుగా అమలు చేస్తాం.**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

సంగెం, మార్చి 11 (మేజర్ న్యూస్ సూర్య )పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజు సంగెం మండల కేంద్రంలోని రైతు వేదిక యందు సంగెం మండలం, 17వ డివిజన్ కి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం 1556మందికి 15 కోట్ల 57 లక్షల 78వేల 496 రూపాయలు,సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా 1173 మంది లబ్ధిదారులకు 3కోట్ల 68 లక్షల 61 వేల రూపాయలను,ఎల్ఓసి పథకం ద్వారా 69 మందికి 1 కోటి 33 లక్షల 91వేల రూపాయల విలువ గల చెక్కులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో పంపిణీ చేసామని అన్నారు.గత ప్రభుత్వంలో లబ్ధిదారులకు కనీసం సీఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెండింగ్ వాటిని కూడా మంజూరు చేశామని అన్నారు.నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల అధికారులు తాసిల్దార్ రాజ్ కుమార్ ఎంపీడీవో రవీందర్ పరకాల నియోజకవర్గ అధికారి ప్రతినిధి జనగం రమేష్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ నరసింహ నాయక్ కాంగ్రెస్ నాయకులు మహిళలు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ సమావేశాల్లో లంబాడ బాష లిపిని అధికారిక భాషగా ప్రకటించాలి

## బాష లిపి ధరవాత్ సాంబయ్య నాయక్ డిమాండ్



సంగెం, మార్చి 11 (మేజర్ న్యూస్ సూర్య )పార్లమెంట్ సమావేశాల్లో లంబాడీ బాష మాట్లాడే ఎంపీల సంఖ్య 160 మంది ఉన్నారని లంబాడీ బాష లిపిని వెంటనే పార్లమెంట్ లో ప్రవేశపెట్టాలని బాష లిపి ధరవాత్ సాంబయ్య నాయక్ అన్నారు.మంగళవారం రోజు సంగెం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య నాయక్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ లో సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో లంబాడా బాష లిపి,అక్షరాలను హింది ఇంగ్లీష్ తెలుగు ఈ ముదు పదాల నుండి లంబాడీ అనే పదం నాల్గవ పదం వచ్చిందని కావున లంబాడీ బాషను అధికారిక బాష చేయాలని డిమాండ్ చేశారు.దేశంలో మొత్తం లంబాడీ ఎంపీల సంఖ్య 160 మంది ఉంటే,ఎమ్మెల్యేల సంఖ్య 800 మంది ఉన్నారని అన్నారు.పార్లమెంట్ సమావేశాల్లో లంబాడీ బాషను అధికారబాషా గా ప్రకటించాలని ధరవాత్ సాంబయ్య నాయక్ డిమాండ్ చేశారు

## పరిమళించిన మానవత్వం



తరిగొప్పుల మార్చ్ 11 మేజర్ న్యూస్ సూర్య నేటి ఆధునిక యుగంలో అవసరం ఉంటేనే తప్ప మాట్లాడని పరిస్థితి అలాంటిది ఒక వ్యక్తి మృతి చెందగా గ్రామస్తులు అందరూ మూడు లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్న సంఘటన తరిగొప్పుల మండలంలోని అక్క రాజు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే మిన్నపురం యాదగిరి వయస్సు 45 అనే వ్యక్తి నర్మెట్ట మండల కేంద్రంలో మార్చి 2 తేదీన తన ద్విచక్ర వాహనం పై తన స్వగ్రామం నుండి నర్మేట కు వెళ్తుండగా ప్రమాదానికి గురైయ్యాడు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించగా ప్రమాదం జరిగిన వెంటనే కోమాల్లోకి వెళ్లిపోయాడు అప్పటినుంచి మార్చి 11వ తేదీ రోజు వరకు మృత్యుతో పోరాడి మంగళవారం రోజున తుది శ్వాస విడిచాడు మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు విషయం తెలుసుకున్న గ్రామస్తులు ప్రతినిత్యం చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా కలివిడిగా ఉండేవాడని కల్మషం లేకుండా ప్రతి ఒక్కరికి పలకరిస్తూ యోగ క్షేమాలు తెలుసుకునేవాడని ఎవరైనా ఆపదలో ఉంటే సహాయం చేసే మంచి మనసున్న వాడిని అలాంటి వ్యక్తి ఈరోజు మా మధ్యల లేడు అన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నామని గ్రామస్తులు దుఃఖిస్తూ తెలిపారు అతని లేని లోటు వారి కుటుంబానికి ఎవరూ పూడ్చలేరని గ్రామస్తుల తెలిపారు ఏదో తమకు తోచిన విధంగా వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు మృతుడు పనిచేసే హమాలీ తమ కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోవడం చాలా బాధాకరమైన వెంటనే వారు 70 వేల రూపాయలు, గ్రామస్తులు అందరూ సుమారు రెండు లక్షల పైనే డబ్బులను సమకూర్చి మొత్తం సుమారు 3 లక్షల రూపాయలు వారి కుటుంబానికి అందస్తున్నట్లు వారు తెలిపారు. దీంతో మండలంలో ప్రజలు మాట్లాడుతూ మానవత్వం ఇంకా బతికే ఉందని మృతుని కుటుంబానికి కొంత ఆర్థికంగా అండగా నిలిచిన గ్రామస్తులను మండల ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అభినందించారు.

## 108 ఆకస్మికంగా తనిఖీ.



కురవి మార్చి 11,మేజర్ న్యూస్ (సూర్య):సీరోలు మండల కేంద్రంలోని అత్యవసర సేవలు అందించే 108 వాహనాన్ని జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహన పనితీరును, పలు రికార్డులు, వాహనంలో నిలువ ఉన్న మందుల ముగింపు తేదీలను పరిశీలించారు .ఈ ఎం టి కేసు తీసుకున్న వెంటనే క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించి వారికి మనోధైర్యాన్ని అందించాలని సూచించారు. కార్యక్రమంలో 108 పైలెట్ ప్రేమ్ చంద్, బంగారి పాల్గొన్నారు.

## పద్మశాలి కుల హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దిడ్డి రమేష్

### నియామక పత్రం అందజేసిన జిల్లా కమిటీ

### పద్మశాలి కుల అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ



శాయంపేట, మార్చి 11, మేజర్ న్యూస్ సూర్య : పద్మశాలి కుల హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దిడ్డి రమేష్ ను నియమిస్తూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నాగేందర్, హనుమకొండ,వరంగల్ జిల్లాలో అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శాయంపేట మండల కేంద్రానికి చెందిన దిడ్డి రమేష్ ను హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు వారు తెలిపారు.పద్మశాలి సంఘంలో కొన్ని సంవత్సరాలుగా కుల అభివృద్ధి కోసం ఉత్సాహంగా పనిచేస్తూ, పద్మశాలి కులాభివృద్ధికి పాటుపడుతున్నందుకు, ఆయన చేసిన సేవలను గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. అనంతరం ఇది రమేష్ మాట్లాడుతూ గతంలో తాను మండల కేంద్రంలోని పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షులుగా పని చేశానని, 2003లో చేనేత సహకార సంఘ అధ్యక్షులుగా పనిచేశానని, అనంతరం డిసిసిబి బ్యాంక్ డైరెక్టర్ గా కూడా పని చేశానని, పరకాల మార్కెట్ కమిటీ డైరెక్టర్గా కూడా పనిచేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని, అందుకు గుర్తించి హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా నియమించారని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర కమిటీకి, లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. మా యొక్క పదవికి గౌరవాన్నిస్తూ పద్మశాలి సంఘ కార్యక్రమాలకు, పద్మశాలి కులాభివృద్ధికి నా వంతుగా సహకారాన్ని అందిస్తూ కుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కోఆర్డినేటర్ పులికంటి రాజేందర్, బిక్షపతి పాల్గొన్నారు.

# సాగునీటి కోసం రైతుకు అండగా గండ్ర రమణన్న





### పంట సాగుకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలం

### చలిగాకు ప్రాజెక్టులో 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చూడాలి

### ఇక్కడి రైతులను కాదని ధర్మసాగర్ కు నీటి పంపింగ్ చేస్తే ఊరుకునేది లేదు

శాయంపేట, మార్చి 11, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని చలి వాగు ప్రాజెక్టు కింద పంట వేసుకున్న రైతులకు నీరు అందించకుండా ధర్మసాగర్ కు నీటిని పంపింగ్ చేయడం అన్యాయమని, ఇక్కడి రైతులకు సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతున్నాయని రైతన్న దిగ్బంది చెంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న కనికరం లేని ప్రజా వ్యతిరేక ప్రభుత్వంపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రైతులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి జోగంపల్లి గ్రామంలోని చలిగాకు ప్రాజెక్టు వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం పంప్ హౌస్ సిఈ అశోక్ కుమార్ తో ప్రాజెక్టు వద్ద నుండి ఫోన్ చేసి చలివాకు ప్రాజెక్టులో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చూడాలని, చలివాగు ఆయకట్టు వెంట పండే పంట పొలాలకు సాగునీరు విడుదల చేసిన తర్వాత ధర్మసాగర్ కి నేటికి పంపిణీ చేయాలని తెలిపారు. అలా కాదని ఇక్కడ పంటలు పండించే రైతులు కాదన్నట్టుగా ఇక్కడి పంట పొలాలని ఎండబెట్టి నీటిని తీసుకెళ్లాలని చూస్తే ఊరుకునేది లేదని పంపు హౌస్ లోని మోటార్లను బందు పెడతామని హెచ్చరించారు. ప్రస్తుతం చలివాగు ప్రాజెక్టులో పది అడుగుల నీటిమట్టం మాత్రమే ఉందని, నెల రోజుల పాటు చలివాగు ప్రాజెక్టులోకి నీటిని విడుదల చేయకపోవడం వల్లే ఈ సమస్య ఏర్పడిందన్నారు. ఇక్కడి రైతులకు సాగు, త్రాగు నీటిని విడుదల చేసిన తర్వాత ప్రాజెక్టులో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు తీసుకొని పైకి నీటిని పంపించాలన్నారు. ప్రాజెక్టులో నీటిమట్టం పెరిగే వరకు మోటార్లను బందు పెట్టాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం లో అన్నపూర్ణగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అనాలోచితమైన పరిపాలన, అసమర్థతల వల్ల ఈరోజు రైతులు ఆందోళనతో, తీవ్రమైన నిరాశ నిస్పృహల మధ్య ఉన్నారని అన్నారు. రైతులు బాధలో ఉన్నందునే రైతుల పక్షాన, ప్రజల పక్షాన మండలంలోని చలిగాకు ప్రాజెక్టు వద్ద ధర్నా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత జనవరి నెలలో దాదాపుగా నెలరోజుల పాటు చలివాగు ప్రాజెక్టులోకి నీటి పంపిణీ జరగలేదని, కాంట్రాక్టర్ కి ఇవ్వాల్సిన నాలుగు నుండి ఐదు కోట్ల రూపాయల బిల్లు



ఇవ్వకపోవడం, దానికి స్పందించకపోవడం తో వర్కర్లకు జీతాలు ఇవ్వలేనందుని వల్లనే పంపింగ్ బంద్ చేయడంతో ఈ సమస్య ఏర్పడిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, రైతుల విషయంలో స్థానిక ఎమ్మెల్యే అసమర్థత స్పష్టంగా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. తాను ఎమ్మెల్యేగా అధికార పక్షంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ వచ్చినప్పటికీ ఎమ్మెల్యేగా తాను ఒకే మాట చెప్పానని రైతుల పంట పొలాలకు నీరు ఇవ్వకుండా పైకి నీటిని ఇవ్వలేమని కరాకండిగా ఆరోజు చెప్పానని, చలివాగుకు మోటార్లను బందుపెట్టి చలి వాగు ఆయకట్టు పొలాలకు నీటిని విడుదల చేశామని గుర్తు చేశారు.ఈ రోజు ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నా పైనుండే పొలాలకు నీళ్లు పోతాయి ఇక్కడి పంట పొలాలు ఎండగొడితే మాత్రం ఎకరాకు రూ.50000/- ల నష్ట పరిహారం ఈ ప్రభుత్వం బేషరతుగా ఇవ్వకపోతే మాత్రం ఖచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని డిమాండ్ చేస్తున్నాం. ధర్నా స్థలానికి ఇరిగేషన్ ఈ ఈ ఇవచ్చి 6 రోజుల లోపు 15 అడుగుల నీటిమట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఒకవేళ కనుక 15 అడుగుల నీటిమట్టం రాకుండా ఇక్కడి పంట పొలాలు ఎండగోడితే మాత్రం రైతుల పక్షాన ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట, గోరికొత్తపల్లి,రేగొండ,చిట్యాల, మొగుళ్ళపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి నియోజకవర్గంలో వేసవి కాలం విద్యుత్ సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మరియు కొడకండ్ల మండలాలకు చెందిన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి అధ్యక్షత జరిగిన సమావేశంలో రాబోయే వేసవి కాలంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో విద్యుత్ అవసరం పెరుగుతుందని, రైతులు, విద్యార్థులు, వ్యాపారస్తులు, గృహ వినియోగదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాన్ని తగ్గించాలి %-% మండలాల్లో నిరంతర విద్యుత్ అందుబాటులో ఉండేలా ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. లోడ్షెడ్యూల్ ప్రణాళికను ముందుగా రూపొందించాలి %-% విద్యుత్ లోడును సమర్థంగా నిర్వహించి, అనవసర విద్యుత్ కోతలు లేకుండా చూడాలని సూచించారు. బలహీనమైన ట్రాన్స్‌ఫార్మర్లు, పాడైన లైన్లను వెంటనే మార్చాలి %-% ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని విశ్లేషించి, అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలని చెప్పారు.పంపింగ్ మోటార్లకు నిరంతర విద్యుత్ అందించాలి %-% రైతులు సాగు కోసం ఆధారపడే మోటార్లకు రాత్రి, పగలు సమయాల్లో సమృద్ధిగా విద్యుత్ అందించేలా చర్యలు



తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారుల స్పందన త్వరితగతిన ఉండాలి %-% విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. కనీసం 24 గంటల ముందస్తు సమాచారం ఇవ్వాలి %-% ఎక్కడైనా అప్రయత్న విద్యుత్ కోతలు ఉంటే,



ప్రజలకు ముందుగా సమాచారం అందించాలని వారు కోరారు. ఈ సమీక్ష సమావేశంలో పాలకుర్తి, కొడకండ్ల మండలాలకు సంబంధించిన విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.